


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9 మార్చి 2025 15 పేజీలు


# నిధుల కొరత...
# పంచాయతీలు వెలవెల..




## - ఇంచార్జిల పాలనలో ఇబ్బందులు
## - ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు తిష్ట

సూర్య కోనరావుపేట

పంచాయతీలకు నిధుల లేమితో కార్యదర్శులు లక్షల్లోపెట్టుబడులు పెడుతున్నారు. అయిన నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి.ఇంతకాలం అప్పులు తెచ్చి పనులు చేపట్టాం... ఇప్పటినుండి తమ వల్ల కాదని కోనరావుపేట మండలంలో వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తమ ఆవేదనను సూర్య పత్రిక తోవెలిబుచ్చారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా, ట్రాక్టర్లు డీజిల్ లేకపోయినా, మోటారు రిపేర్లు వచ్చిన, పైపులైను లీకేజీలు, వాటర్ పైప్ లైన్ లీకేజీ నిర్మాణాలు, కార్యదర్శులు చేపట్టకపోతే వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇంతకాలం కార్యదర్శులు సొంతంగా ఖర్చులు వేసిన ఖర్చులు తిరిగి రాకపోగా నగదు చెల్లించకుండా సామాగ్రిని షాపు నిర్వాహకులకు ఇచ్చేందుకు నిరాకరిస్తుండడంతో పనులు అన్ని నిలిచే పరిస్థితులు నెలకొన్నాయి. 2లో..

# మహిళల ప్రగతితోనే సమాజ అభివృద్ధి

- కలెక్టర్ పమేలా సత్పతి
- బాలికలూ ఉన్నత చదువులు చదవాలి
- ఏ రంగంలో ఉన్నా..గౌరవం పెరిగేలా పనిచేయాలి
- కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

మహిళలు ఉన్నత చదువులు చదివి, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని.. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని.. ఎంత కష్టమైనా ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని.. అవకాశాలు సద్వినియోగం (మిగతా 2లో)



# కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతి రోజు రైలు నడపాలి

- కేంద్ర రైల్వే శాఖ మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతి రోజు రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు.లేఖలో కరీంనగర్ నుండి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుండి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది.ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. (మిగతా 2లో)

# ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు సదవకాశం
- ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ
- కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 18002331495 ఏర్పాటు



సూర్య రాజన్న సిరిసిల్ల.

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ కోసం సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 లక్షల (మిగతా 2లో)

# నిధుల కొరత... పంచాయతీలు వెలవెల

**సూర్య తోనరావుపేట**

15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వని కేంద్రం ప్రతి గ్రామపంచాయతీ కి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుంది. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాల్సి ఉంది. పంచాయతీల్లో పాలకవర్గాలు లేనందున నిధులు విడుదల చేయలేమంటూ కేంద్రం చేతులెత్తేసింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి కానీ ఆవేమి లేక ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకుపోతున్నాయి ఒక్కో అధికారికి మూడు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది..

**సర్పంచులు పదవీ కాలం ముగిసీ 13 నెలలు...**

ధ్వంసమైన రోడ్లు, మంచినీటి పైపులైన్లు, వీధిలైట్ల మరమ్మతులు నూతన అభివృద్ధి పనులను చేపట్టకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి 13 నెలలు అయినా ఇంతవరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. దాంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది ఫలితంగా స్థానికంగా పంచాయతీ సెక్రటరీలపైనే మొత్తం భారం పడుతున్నది. అభివృద్ధి పనులు పడకేశాయి మరమ్మత్తులు అటకెక్కాయి. ఎప్పుడు చూసిన గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక అధికారులు, కార్య దర్శులు ఉండక పోవడం తో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఎప్పుడు చూసిన తాళాలు వేసి ఉంటున్నాయి. ఎంపిడివో లేకపోవడం, ఇంచార్జి ఎంపీడీఓ ఎప్పుడు వస్తున్నారో ఎవరికీ తెలియదు. దీంతో మండలం లో ప్రత్యేక ప్రాలన పడకేసింది.

**అప్పుల పాలవుతున్న కార్యదర్శులు**

మండలంలోని గ్రామాలలో డ్రైనేజీ నిర్మాణం మంచినీటి పైపులైన్లు రోడ్లు కొన్ని గ్రామాల్లో వీధిలైట్ల మరమ్మత్తులను చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను పడుతున్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. 13 నెలలుగా పంచాయతీలు ప్రత్యేక అధికారులు పాలనలో ఉండగా ప్రభుత్వం నుండి నిధులురాకపోవడంతో పల్లెలలో సమస్యలు పేరుకు పోతుడడంతో చేసేదేమీ లేక అప్పులు చేసి పైపులైన్ల లీకేజీలు బోర్ల మరమ్మతు చేయిస్తున్నారు.

# బిజేపి,బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్‌దే విజయం

- కొత్తగా చేరిన సునీల్ రావు మొదలు బిజేపిలో ఉన్న అసమ్మతి వాదుల గురించి తెలుసుకో
- సునీల్ రావు సిఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయా నీది
- పద్దతి మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు
- సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి,బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాడని ఓటర్లకు అవగాహన కల్పించి ఉంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5 వేల పైన మెజారిటీ తో గెలిచే వాడని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత ఓట్ల గురించి చిన్న చిన్న తప్పుల వల్ల ఓటు చెల్లకుండా పోతుందని తెలియక పోవడం వల్ల 28 వేల ఓట్లు వృధా అయ్యాయని అందులో సగానికి పైగా కాంగ్రెస్ అభ్యర్థి కి చెందినవే ఉన్నాయని నరేందర్ రెడ్డి అన్నారు.మెజారిటీ ఓటర్ల తీర్పు కాంగ్రెస్ అభ్యర్థి వైపు ఉన్నా సాంకేతికంగా ఓటమి పాలు కావడం జరిగిందని దీనికి బిజేపి నాయకులు విర్ర వీగడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి విమర్శించారు.ఓటర్లు ఈవీఎం లకు అలవాటు పడ్డారని ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరుకు ఎదురుగా కొంతమంది 01 అని ఓటర్ లిస్టులో 2 వ స్థానంలో ఉండడం వల్ల 02 అని రైట్ గుర్తు పెట్టి ఇలా దాదాపు 15 వేలకు పైచిలుకు ఓట్లు చెల్లని ఓట్లు వేశారని వీరందరూ కూడా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు గానే వేశారని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలో సమన్వయం గురించి సునీల్ రావు మాట్లాడడమేంటని కొత్తగా బిజెపిలో చేరిన సునీల్ రావు మొదలు బిజేపీ లో ఉన్న అసమ్మతి వాదుల గురించి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.సిఎం రేవంత్ రెడ్డి గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే స్థాయి సునీల్ రావుది కాదని రొటీన్ పర్యటనలో భాగంగా ప్రజలకు కులగణన గురించి,ఎస్సి వర్గీకరణ గురించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజలకు వివరించడానికి ముఖ్యమంత్రి పర్యటన చేశారని అదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున వాటి గురించి మాట్లాడారు అంతేగాని ప్రత్యేకించి ఎమ్మెల్సీ ఎన్నిక గురించి ముఖ్యమంత్రి పర్యటన చేయలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ సింగ్ బిఆర్ఎస్ కండువా కప్పుకొని నామినేషన్ దాఖలు చేశాడని ఆయనకు బిఆర్ఎస్ మద్దతు ఇవ్వకుండా చీకటి ఒప్పందం ప్రకారం బిజేపీ కి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ విలేకరుల సమావేశంలో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,అర్ష మల్లేశం,నగేష్ ముదిరాజ్ జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్, మామిడి సత్యనారాయణ రెడ్డి,కుర్ర పోచయ్య,చాంద్ పాషా,మహమ్మద్ భారీ, బషీర్,వాడి వెంకట్ రెడ్డి,ఆంజనేయులు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని 4వ వార్డులో మాజీ కౌన్సిలర్ ప్రతాప తిరుమల్ రెడ్డి శ్రీరామ హాస్పిటల్ సహకారంతో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మంది వార్డు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, బిపి, షుగర్ రక్త పరీక్షలు, నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైద్యురాలు మౌనిక, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఇంటిల్లిపాది బాగుంటుం దని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వైద్యులను, ప్రజా ప్రతినిధులను తిరుమల్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం నంభి భరణి కుమార్, ముప్కె శ్రీనివాస్, పూరి, సిబ్బంది ఐషు, అంజలి, సునీత, దీపిక, సంధ్య, సతీష్, నిఖిల్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు భూమి పూజ

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం స్వగ్రామం పచ్చునూరులో సతీమణి డా. అనురాధతో కలిసి బిజీబిజీగా గడిపారు. పచ్చునూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులతోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికి హారతులిచ్చారు. వివిధ పథకాల కింద కోటి 38 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సుడా చైర్మన్ తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజలు చేశారు. తొలుత యాదవ్ నగర్ లో నిర్మించిన సీసీ రోడ్డు కు సంబంధించి శిలాఫలాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనుకు, అలాగే సెంట్రల్ లైటింగ్ పనులకు భూమిపూజ చేశారు.

## ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా తాళ్ల సుమంత్

**సూర్య గంగాధర**



కరీంనగర్ జిల్లా గంగాధర గ్రామానికి చేందిన తాళ్ల సుమంత్ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.చొప్పదండి నియజికవర్గ అధ్యక్షులు గా పని చేసి ఇతను రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైనా సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ ని మరింత పటిష్టంగా బలపరుస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళల ప్రగతితోనే సమాజ అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఉన్నత చదువులు, ఆర్థిక స్వేచ్ఛ మహిళల సొంతమైతే సాధికారత సాధ్యమవుతుందన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ప్రవర్తన నేర్పుతున్నామన్నది తల్లిదండ్రుల పై ఆధారపడి ఉంటుందన్నారు.మంచి, చెడు చెప్పి విచక్షణ కల్గిన పిల్లలుగా తీర్చిదిద్దాలన్నారు.రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ.. ఎవరు వస్తారని ఎదురు చూడకుండా మనకు మనం ఎదగాలన్నారు.బాలికల హక్కులు, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చట్టాలను వివరించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి కలెక్టర్ ను వివిధ శాఖల ఉన్నతాధికారులు సన్మానించారు.శ్రీనిధి రుణాల్లో పనితీరు కనబరిచినందుకు జమ్మికుంట, హుజురాబాద్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాళ్లకు సర్టిఫికెట్, మెమోంటో అందించారు.ఈ సందర్భంగా బాలభవన్ చిన్నారులు , వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు, యోగ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా అదనపు వైద్యాధికారి సుజాత, మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, సీడీపీఓలు అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతి రోజు రైలు నడపాలి

(మొదటి పేజి తరువాయి)

తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు ,స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది..తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులు ఉత్తర తెలంగాణ నుండి తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలు తొలగించి కరీంనగర్ నుండి తిరుపతి కి నిత్యం రైలు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అని తెలిపారు.

## ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయిందన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్న కలెక్టర్ ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ లోగా క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు.

**-జిల్లాలో 42వేలకు పైగా దరఖాస్తులు.**

క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రమబద్దీకరణ చేసుకోవాలని,ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలన్నారు. జిల్లాలో 42,942 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని,అందులో 34229 దరఖాస్తులు ప్రాసెస్ చేయగా, ఇంకా మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు.

## వాల్మీకి నందిని విద్యాలయంలో స్పోర్ట్స్ డే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని వాల్మీకి నందిని విద్యాలయంలో స్పోర్ట్స్ డే ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవితకు పాఠశాల చదువులే మొదటి మెట్టని పాఠశాలల్లో చదువుకొని ఎంతోమంది ఉన్నతులుగా ఎదిగారని వారిని చూసినప్పుడల్లా గర్వంగా ఉందని ఒక వ్యవసాయ కుటుంబంలో పుట్టి చదువుకుని ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానని ప్రతి ఒక్కరికి పాఠశాల విద్య తొలి మెట్టని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## బ్రతుకున్నన్ని రోజులు నా ఊరికి సేవ చేస్తా

### - బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మాట్ల మధు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్ల మధు మాట్లాడుతూ నిన్నటి రోజున ప్రెస్ మీట్ పెట్టి దళితులు అయి ఉండి నన్ను విమర్శిస్తారు,దళితులను పావులుగా వాడు కుంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి, నా గ్రామా నికి సేవ చేస్తా,జిల్లాకే నా గ్రామం తలమానికం నా ప్రజలకు నా గ్రామానికి ఎల్లవేళలా సేవ చేస్తా,కేటీఆర్ ను రారా పోరా అంటే బట్టలి ప్పించి కొడతా అన్నానే తప్ప చెప్పుతో కొడతా అని నేను అనలేదు,నీ లెక్క డబ్బులు తీసుకొని పోటీలో నిలబడలేదు వార్డు మెంబర్గా గెలువని నువ్వా నా గురించి మాట్లాడేది,మండే పల్లి గ్రామంలో భూమిని అక్రమంగా ఆక్రమించు కున్నది వాస్తవం కాదా, ఇసుక ట్రాక్టర్ల దగ్గర పైసలు తీసుకున్నావు మర్చిపోయావా ఇవ్వకపోతే కేసులు పెట్టిస్తానని దాదాగిరి చేసింది నువ్వు, నేను డాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకుంటానని ఆరోపిస్తావా నా ఊర్లోకి వచ్చి నిరూపించు, నా పేరును నిమ్స్ లోకి వెళ్లి అడుగు మా గ్రామంలో ఎవరికి వైద్య సహాయం కావాలన్నా వాళ్ళకు అండగా ఉన్నాను.నీ అనుచరులకు తాగి పిచ్చి ఫోన్లో బెదిరింపులకు పాల్పడితే భయపడతాం అనుకున్నావా,ఏండ్ల నుండి కబ్జాలో ఉండి దున్నుకుంటున్న మా భూమిని నా భార్య పేరు మీద చట్టపరంగా చేసుకున్నాం,300 మందికి పట్టాలు ఇప్పించి,50 మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించిన నీలాగా దోచుకొని పనిచేయలేదు, నేరెళ్ల ఘటనలో బాధితులకు కేటీఆర్‌తో మాట్లాడి అండగా నిలిచిన ఖచ్చితంగా దళితుల పక్షాన నిలబడి వాళ్లకు న్యాయం చేస్తా,నువ్వు వార్డు మెంబర్ గానైనా పోటీ చేసి ప్రెస్ మీట్ పెట్టు,పద్ధతిగా మాట్లాడడం నేర్చుకో పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడకు,నేను సబ్జెక్టు పరంగా మాట్లాడితా, వ్యక్తిగతంగా మాట్లాడితే ఊరుకోను,కేటీఆర్‌ను విమర్శిస్తే మాటకు మాట అంట మరోసారి కేటీఆర్ విమర్శిస్తే ఊరుకోం. వచ్చేది మా ప్రభుత్వం ఒక్కొక్కరి సంగతి కచ్చితంగా చూసుకుంటాం. ఈ విలేకరుల సమావేశంలో కుర్మ రాజయ్య,సావనపల్లి పరుశరాములు, సిలువేరి చిరంజీవి,మీసాల కృష్ణ, గుండు ప్రేమ్ కుమార్,కొయ్యడ రమేష్,ఇమ్మనేని అమర్ రావు,బండి జగన్, ఆత్మకూరు చంటి యాదవ్, గుండి మహేష్ ముదిరాజ్, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ రాజగోపురం ప్రాణ ప్రతిష్టకు విరాళం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన యువకులు ఉపాధి నిమిత్తం దుబాయి వెళ్లి గ్రామ అభివృద్ధి కమిటీ–దుబాయ్ గ్రూపుగా ఏర్పడి గ్రామంలో నేడు ప్రారంభం కానున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని రాజగోపుర ప్రతిష్టాపన మహోత్సవా నికి వారి వంతుగా 54 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ మాదాడి కిషన్ రావు, ఆలయ ప్రధానార్చకులు కందాలై వెంకటరమణాచార్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రూపు ఆర్గనైజర్స్ కొడగంటి గంగాధర్, మాదం బాబు, వివేకానంద సేవ సమితి సభ్యులు లోకోజి సతీష్, పాటి సుధాకర్, పంచర్పుల దివ్యసాగర్, మూడపల్లి ముఖేష్, జాలగంగాధర్, తోట శంకర్, ఏన్నం శ్రీధర్, దురిశెట్టి రాజు మరియు గ్రూప్ సభ్యులు సకినాల గంగాధర్, కోన నరసయ్య, పులి పరుశరాములు, ఆర్సం సతీష్, బండపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు. రన్నింగ్ పోటీలలో అనేక పథకాలు సాధించిన అథ్లెట్ రామాను జమ్మను కూడా ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత మాట్లాడుతూ లక్షకు పైగా సభ్యత్వాలతో తెలంగాణ మహిళా కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల కంటే ముందుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తుందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో అనేక కార్యక్రమాలలో మహిళలను భాగస్వా మ్యంలో చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు పెద్దపీట వేశారని,పథకాలను మహిళల పేరుతోనే అమలు చేస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, టౌన్ ప్రెసిడెంట్ సామల రోజా,కోడం సుధా, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, వార్డు అధ్యక్షులు లత, రోజా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి గ్రామంలో మహిళా దినో త్సవం సంద ర్భంగా మహిళ ఉద్యోగులకు శాలువ కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సమీర్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగెల రాజు,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, ఎండి.హనీఫ్,సుంచుల కిషన్,సిరిసిల్ల దేవదాస్,గడ్డమీది శ్రీనివాస్, మధు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## "మా అనాధ వృద్ధాశ్రమం"లో...
## మహిళా దినోత్సవ వేడుకలు...

### - ఎల్లారెడ్డిపేట అంగన్ వాడి టీచర్ల నిర్వహణ

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల కేంద్రంలోని "మా అనాధ వృద్ధాశ్రమం"లో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని...ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన అంగన్ వాడి టీచర్లు నర్మదా కవిత సులోచన సునీతలు మాఅనాధ వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సబ్బులు బిస్కెట్లు పండ్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఎల్లారెడ్డిపేట అంగన్ వాడి టీచర్లు ఆశ్రమంలో మహిళా దినోత్సవం ను జరుపుకుంటూ వృద్ధులకు మేము మీతో ఉన్నాం ఎప్పుడూ ఉంటామని భరోసాను కల్పిస్తున్న అంగన్ వాడిలకు నిర్వాహకులు నర్సయ్య గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని అన్ని తానై సేవలు చేస్తున్న నర్సయ్య గౌడ్‌ను అంగన్ వాడి టీచర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు.

## రహీంఖాన్ పేటలో
## బండి సంజయ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని రహీం ఖాన్ పేట గ్రామంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు బత్తిని స్వామి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బిళ్ళవేణి పరాశురాము,బిజెపి సీనియర్ నాయకులు బత్తిని సాయ గౌడ్, తిప్పారపు శ్రవణ్, వజ్జేపల్లి శ్రీకాంత్, చిమ్మనగొట్టి శ్రీనివాస్, సాయిప్రసాద్ రెడ్డి, చొప్పరి వంశీ,బత్తిని నారాయణ, పూదరి మల్లయ్య, కంటం కనకయ్య, పూదరి అంజయ్య, పొన్నగంటి తిరుపతి, ఏనుగుల పరశురామ్, ఏనుగుల బుచ్చయ్య, దామ అంజయ్య, ఉత్కం పరుశురాం, కత్తి వీరయ్య నార్ల శ్రీనివాస్, తోత్తుల ఎల్లయ్య, పెకసు రమేష్, ఏనుగుల మహేందర్, కుస నరేష్‌లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మర్లపేట శివారులో మూడు ట్రాక్టర్లు ఒక జెసిబి పట్టివేత

### - వాహనాల యజమానులు డ్రైవర్లపై కేసు నమోదు..

**సూర్య బోయినపల్లి**



మండలం మర్లపేట గ్రామ శివారు లోని వాగు వద్ద నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఒక జెసిబి ని పట్టుకున్న పోలీసులు. మర్లపేట నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు మూడు ట్రాక్టర్లు, జెసిబి పట్టుకొని సీజ్ చేసి వాహనాల యజమానులపై ,డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు. ఎవరైనా అను మతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ప్రారంభమైన మడలేశ్వర ప్రాణ ప్రతిష్ట

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో మహా మడలేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవము శనివారం రోజున రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. వేద పండితులు రాచర్ల రఘురామ శర్మ ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం యాగశాల ప్రవేశం, అంకురార్పణం, గణేష, యోగిని, వాస్తు, క్షేత్ర పాలన, నవగ్రహా, సర్వతో భద్ర, మండల స్థాపన, ప్రధాన కలశ స్థాపన,కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవత ఆవాహనం, సాయం త్రం విగ్రహముల జలాధివాసం తీర్థ ప్రసాదాల వితరణ. కార్యక్రమాలను ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సాయి భరద్వా జ్ శర్మ, బుగ్గ వాసు శర్మ, రాము, రక్షిత్ శర్మ, ఎం నందకిషోర్, శ్రీకాంత్ శర్మ, రామచంద్ర శర్మ, నిఖిల్ శర్మ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ అధ్యక్షుడు పెద్దూరు సాలయ్య, మల్లయ్య, అంజయ్య, దేవరాజు, పెద్దూరి అజయ్ రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మందుతో ఎండిన మక్క చేను

### - ఫర్టిలైజర్ షాప్ పై కేసు నమోదు..

**సూర్య బోయినపల్లి**



నీలోజుపల్లి గ్రామానికి చెందిన ఎర్ర అనిల్ కుమార్ రైతు యొక్క మక్క చేనుకు టర్మినేటర్ అనే మందు కావాలని వెంకట్రావుపల్లి గ్రామ శివారులో గల HTR KISANAGRIMALL ఫర్టిలైజర్ షాపు నందు అడుగగా దానికంటే మంచి మందు నా వద్ద ఉన్నదని KENBOUY GR 4KG అను మందు ఇచ్చి మంచిగా పని చేస్తుందని వాడమని చెప్పగా అట్టి మందు తీసుకువెళ్లి తన మక్కచేనుకు వేయగా మక్కా చేను మొత్తం ఎండి పోయిందని షాపు యజమాని అయిన కొండ శ్యామ్, షాపు పైన, నకిలీ మందు ఇచ్చిన కంపెనీ పైన చేను చూడడానికి వచ్చిన గట్టయ్య అను వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 9 మార్చి 2025



# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్
## - జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**

మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి ఎస్పి ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించ గలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని,



మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాములు, మహిళా ఎస్ఐలు గీత, సుప్రియ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హొంగార్డ్స్ పాల్గొన్నారు.





## మహిళల ఆరోగ్య సంరక్షణనే దేశ సంరక్షణ

**సూర్య జగిత్యాల**




మహిళలు ఆరోగ్యవంత జీవనాన్ని కొనసాగించే విధంగా సంరక్షించబడినప్పుడే దేశం సురక్షితంగా సంరక్షించబడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సి.పద్మిని కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్ లో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ జగిత్యాల, జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు క్యాన్సర్ ముక్త భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీలత మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు అందించే వ్యాక్సిన్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు ఈరోజు నిర్వహించిన శిబిరంలో 28 మంది బాలికలు మహిళలు వ్యాక్సినేషన్ పొంది ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ గూడూరి శ్రీలత, డాక్టర్ వోద్నాల రజిత, డాక్టర్ నాగరత్న, డాక్టర్ మోర రోజా, డాక్టర్ సుదక్షణ దేవి, డాక్టర్ స్వరూప వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి మూల్యాంకన భత్యంకై డిఇఓకు టీఆర్టీఎఫ్ వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా ఎస్ఎస్సి పరీక్షల జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు భత్యం వెనువెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కే రాము ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో మూల్యాంకన కేంద్రం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నది గత రెండు సంవత్సరాలుగా మూల్యాంకనం చేస్తున్న ఉపాధ్యాయులకు ఇప్పటికీ ఎటువంటి మూల్యాంకన భత్యం కానీ టీఏ,డీఏలు గాని అందలేదని ఇప్పటికైనా సమస్య పరిష్కరించి భత్యం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిఇఓ ను కోరడం జరిగింది. లేనిపక్షంలో రాష్ట్ర సంఘ సూచన మేరకు ఈ సంవత్సరం జరిగే మూల్యాంకనం ను బహిష్కరించుటకు పిలుపునివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి టిఆర్టిఎఫ్ బాధ్యుల సమక్షంలోనే మూల్యాంకణ భత్య సమస్యను రాష్ట్ర పరీక్షల విభాగం అధికారులకు చరవాణి ద్వారా సంప్రదించడం జరిగింది. స్పందించిన రాష్ట్ర పరీక్షల విభాగ అధికారి వెనువెంటనే సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని, మూల్యాంకన భత్యాన్ని వారంలో జిల్లాకు అందించే విధంగా చర్యలు చేపడుతామని జిల్లా విద్యాధికారి రాముకి తెలిపారు. ఉపాధ్యాయులకు ఎస్ఎస్సి మూల్యాంకణ భత్యము అందించడంలో టిఆర్టిఎఫ్ ప్రాతినిధ్యం పై వెంటనే స్పందించి రాష్ట్ర పరీక్షల విభాగం అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన జిల్లా విద్యాధికారికి టిఆర్టిఎఫ్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుర్రం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్, నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలో ఎల్ ఐసి రావికంటి సత్యం ఎం డి ఆర్ టి, సి ఎం ఎస్ గ్యాలాక్సీ క్లబ్ నెంబర్ ఆధ్వర్యంలో రాజారాంపల్లి గ్రామంలో అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళలకు శాలువలతో సత్కరించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా,సత్యం మాట్లాడుతూ,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇన్చార్జ్ మంగ,లత, జ్యోతి, రీనా, మహిళ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం సంతోషం గా ఉందని మహిళలకు, రాబోయే తరానికి ఎల్ఐసి సేవలు,వినియోగాన్ని వివరించారు.

## గౌతమ్ మోడల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి అరుంధతి మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకే గ్రాడ్యుయేషన్ డేను ప్రతి ఏడాది నిర్వహిస్తామని, విద్యార్థులను ప్రతిభ వంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇంచార్జి సృజన, హైస్కూల్ ఇంచార్జి హేమలత, ప్రైమరీ ఇంచార్జి గీతాంజలి, ఐసి బ్యాచ్ ఇంచార్జి రఫీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వాతంత్రంతోనే మహిళాభివృద్ధి

**సూర్య జగిత్యాల**




మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే మహిళ అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా.సాయి సుధ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ధరూర్ క్యాంపులో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సాయి సుధ మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలు విద్యావంతులై ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడ్డప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి గృహిణి కుటుంబ విలువలను కాపాడుతూ తమ సంతానానికి నైతిక విలువలను బోధించినప్పుడే సమాజంలో నేరాలు తగ్గుముఖం పడతాయని ఈ విషయంలో కుటుంబంలోని మహిళల పాత్ర చాలా ముఖ్యమని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సేవా భారతి వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం, ఉచిత ట్యూషన్ సెంటర్ల నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసిడి శ్రీలత,ఐల్నేని శిరీష, నక్క కవిత, ఆవాస కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోకరావు, సంపూర్ణ చారి, ఆయిల్నేని వెంకటేశ్వరరావు, బొమ్మెర సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్‌తో ఉజ్వల భవిష్యత్తు

### - జగిత్యాల కామర్స్ ఫోరం ఆవిర్భావ సభలో వక్తలు

**సూర్య జగిత్యాల**



కామర్స్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జగిత్యాల కామర్స్ ఫోరం వ్యవస్థాపకులు శ్రీపాద నరేష్, ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులతో కలిసి వారు జగిత్యాల కామర్స్ ఫోరం ను ప్రారంభించారు. కామర్స్ తో విద్యార్థులకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని కామర్స్ అనేది సేవా రంగం కిందికి వస్తుందని అన్నారు.. సైన్స్ విద్యార్థులకు సైతం కామర్స్ చదవడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇంటర్మీడియట్ స్థాయి నుండే కామర్స్ ను చదవడం ద్వారా కామర్స్‌లో మేలుకులను సులభంగా నేర్చుకోవచ్చునీ అన్నారు. కామర్స్ ను హైస్కూల్ స్థాయి నుండి ఒక సబ్జెక్టుగా ప్రభుత్వం పెట్టాలని వారు కోరారు. తద్వారా విద్యార్థులకు చిన్నతనం నుండే కామర్స్‌పై అవగాహన పెరుగుతుందన్నారు. కామర్స్‌ను హై స్కూల్ స్థాయి నుండి ఒక సబ్జెక్టుగా పెట్టేందుకు త్వరలోనే తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని కలిసి వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, రెసిడెన్షియల్ కాలేజిల అధ్యాపకులు, కేజీబీవీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసేది మహిళలే

## - అక్షయపాత్రలా అందరికీ అన్ని అందించే స్త్రీని గౌరవిద్దాం - శారద బలరాం

**సూర్య-గోదావరిఖని**

మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారని, పురుషులతో సమానంగా ప్రతిదీ చేయగల సమర్థులని, స్త్రీ శక్తి అసాధారణమైనదని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సతీమణి శారద బలరాం అన్నారు. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ వుహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్.సి.ఓ.ఎ క్లబ్ వేడుకలకు ఏరియా జీఎం డి.లలిత్ కుమార్, సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎక్కడ పని చేసినా కూడా ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్థిల్లుతుందని, తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు మహిళలు ఎంతగానో కృషి



చేస్తారని వివరించారు. పిల్లల్ని పెంచడం, కుటుంబాన్ని నిర్మించడం, పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వాటిలో కీలక పాత్ర పోషిస్తుందని, మహిళల విజయాలను తలచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం ఆనందంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మన జీవితంలో, సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలను కల్పించాలని కోరారు. స్త్రీ ఒక తల్లిగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా... ఇలా అనేక రకాల పాత్రలు పోషిస్తూ అక్షయ పాత్రలా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీ ని ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కలెక్టర్లు, ఐపిఎస్, డాక్టర్లు, లాయర్లుగా ఎదగాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణిలోని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటి యుసి సెంట్రల్ సెక్రటరి కె.స్వామి, సి.ఎం.ఓ.ఐ ప్రెసిడెంట్ బి.మల్లేశం, డిజియం పర్సనల్ డి.కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, శ్రావణ్ కుమార్, సేవా సెక్రటరీ శిరీష చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ బీనా సింగ్, సోనాలి భైద్య, లక్ష్మీ శిరీష, కో-ఆర్డినేటర్లు తిరుపతి, రవి కుమార్ తదితరులతో పాటు సేవా శిక్షకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగిరి,కమాన్ పూర్ మండలాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి,కమాన్ పూర్ మండలాలలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. మహిళా సోదరీమణులకు శాలువాతో సన్మానం చేసి, కేక్ కట్ చేసిపూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. రామగిరిమండల మహిళా అధ్యక్షురాలు రాధారెడ్డి, మాజీ ఎంపీపీ నీరజ, తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామగిరి నాగరాజు లావణ్య, మండల మహిళా నాయకురాలు జాగిరి రజిత, కెక్కర్ల స్వరూప, ఆరెల్లి విజయ, మొగిలి రేణుక, సదాలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.నాయకులు బర్ల శ్రీనివాస్, ఆరెల్లి కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్ తీగల సమ్మయ్య, దాసరి శివ, ఎరుకల బాబురావు, కండె పోషం, రామగిరి నాగరాజు, పీవీ గౌడ్, సిద్ధం రామనారాయణ,బంకు మల్లేష్,చక్రి, బత్తుల శంకర్ పాల్గొన్నారు.రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయురాలకు వ్యాసరచన, గేమ్స్



నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయురాలకు పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రాము, పీఈటి భాగ్యలక్ష్మి, టీచర్స్ అనిషా, స్వాతి, ఇందిరా, కోమలత,జ్యోతి, శైలజ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కమాన్ పూర్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంతరాజ తీయ మహిళ దినోత్సవం సందర్భంగా వైద్యురాలు, కంప్యూటర్ ఆపరేటర్‌లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోల్దాసరి సాయి కుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, ఎలబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్, సాన సురేష్‌లు పాల్గొన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలకు జూలపల్లి గ్రామంలోని ఆదర్శ నగర్‌లో సాన గార్డెన్ లో శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, అనవేన లక్ష్మీరాజం, జబ్బార్ ఖాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. రామగిరి మండలం పెద్దం పేట గ్రామ పంచాయతీలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా మహిళా గ్రామ సభ నిర్వహించి మహిళలకు వ్యక్తి గత శుభ్రత, తడి చెత్త పొడి చెత్త,ప్లాస్టిక్ వెస్టేజ్ రోడ్లపై వేయకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి అవగాహన కల్పించడం జరిగింది. చందనాపూర్, పెద్దంపెట్ గ్రామ పంచాయతీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గ్రామసభలు నిర్వహించారు. రామగిరి మండలం కల్వచేర్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి హాజరైనారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - లోక్ అదాలత్‌లతో ఇరువర్గాలకు సమ న్యాయం - జడ్జి దుర్గం గణేష్

**సూర్య- సుల్తానాబాద్**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, లోక్ అదాలత్‌లతో ఇరువర్గాలకు సమ న్యాయం జరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల న్యాయసేవాదికర సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి జడ్జి గణేశ్ సీనియర్ మహిళా కక్షిదారులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ మార్గం ద్వారా ఇరు పక్షాల అంగీకారంతో లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవచ్చునని, కక్షి దారులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ నేరెళ్ళ శంకరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజిపి దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజంతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య ఓదెల**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో వారితోపాటు విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళా తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉంటుందని, ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారని మహిళా సాధికారత ద్వారా దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు.ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలియజేసిన ఆయన అనంతరం మహిళా పోలీస్ సిబ్బంది ప్రవళిక, రజిత, భారతమ్మ లను సన్మానించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సుధాకర్, వీరస్వామి రత్నాకర్, లక్ష్మీరాజం, కిషన్, శ్రీనివాస్, రాము, రాజేందర్, శివశంకర్, రాజు, హరీష్, సతీష్ పాల్గొన్నారు.

# మహిళలే సమాజానికి ఆధారం

**సూర్య మంథని రూరల్**



మహిళలు సమాజానికి ఆధారమని ఖానాపూర్ గ్రామ యువ నాయకులు పుట్ట సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మంథని మండలం ఖానాపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో పుట్ట సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అమ్మకుంటి లక్ష్మి, ఏఎన్ఎం స్వప్న, ఆశా కార్యకర్త జంజర్ల రాజేశ్వరి, పోస్ట్ విమెన్ రజిత, అంగన్వాడి ఆయా పుట్ట రజిత, మధ్యాహ్నం భోజనం కార్మికురాలు తోట ఓదమ్మ, పాఠశాల సిబ్బంది పుష్పలతలను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం పుట్ట సుధాకర్ మాట్లాడుతూ మహిళ లేనిదే మనుగడ లేదని, మహిళలే సమాజానికి ఆధారమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితను కలిసిన రాజేశ్వరరావు దంపతులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు గ్రీన్ ఇండియా చాలెంజ్ కో-ఆర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు-సతీమణి మేఘన రాణి దంపతులు కల్వకుంట్ల కవితను కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, మహిళల ఆశీర్వాదం మనకే ఉంటుందని టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కవితతో తెలిపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మథర్ తెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల మహిళా అధ్యాపకులు, మహిళా విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అడవెల్లి నవత మహిళల అభ్యున్నతిని కొనియాడారు. కళాశాలలో బోధించే మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పడాల పవన్, తదితర విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

**సూర్య ఎలిగేడు**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎలిగేడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని అనగా అంగన్వాడి టీచర్స్ హెల్త్ వర్కర్స్ మహిళా సంఘాల ప్రతినిధులను శాలువాతో సన్మానించి స్వీట్స్ పంపిణీ చేసి మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్క కార్యక్రమాలు చేపడుతుందని వివరించడం జరిగింది కావున మహిళలు అన్ని రంగాల్లో రాణించ కలగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ,మాజీ సర్పంచ్ గోలే కావేరి భూమేష్, అంగన్వాడి టీచర్స్, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేసే వరకు పోరాటం ఆగదు

**- బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి - రైతులతో కలిసి రాయిని చెరువు పరిశీలన**

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామంలోని రాయిని చెరువును పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను కట్టి 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేయకుండా 11వ ప్యాకేజీకు నిధులను తీసుక పోయిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడుతూ రాష్ట్ర ప్రభుత్వం 9వ ప్యాకేజీ పనులను పూర్తిచేసే వరకు పోరాటం ఆగదని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. వీర్నపల్లి మండలం ఉమ్మడి మద్దిమల్ల గ్రామంలో 9వ ప్యాకేజీ పనులు పూర్తికాక ఎండిపోయిన రాయిని చెరువును రైతులు, నాయకులతో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాయిని చెరువు ఎండిపోవ దంతో ఆయకట్టు యాసంగి పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టామని గొప్పలు చెప్పుకునే షాడో సీఎంగా పనిచేసిన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఒక్కసారి ఎండిపోయిన రాయిని చెరువును సందర్శించాలన్నారు. రైతులకు



సాగునీరు అందించి దాహార్తి తీర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుని కట్టలేదని మా నీళ్లను సిద్దిపేటకు తరలించేందుకే ప్రాజెక్టులు కట్టారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా రైతాంగానికి న్యాయం చేయడానికి ప్రాజెక్టులు ఉపయోగపడడం లేదన్నారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి రాయిని చెరువుకు రావల సిన పైప్లైన్ పనులను కంచర్ల అటవీ ప్రాంతంలో ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే గతంలోనే పెండింగ్ పనులను ఎందుకు పూర్తి చేయలేదని, రాయిని చెరువు భూములు మీ నాయకులకు సంబంధం చినవని పనులను ఆపారా అని ఎమ్మెల్యే కేటీఆర్‌కు సవాల్ విసిరారు. రాయిని చెరువు నింపితే మండలంలోని అన్ని గ్రామాల్లో పంట పొలాలు సస్యశ్యామలమవుతాయన్నారు. పిసిసి అధ్యక్ష హోదాలో ఎల్లారెడ్డిపేటకు వచ్చిన రేవంత్ రెడ్డి 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తా మన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం మీద ఐదు నెలలు గడుస్తున్నా పనులు ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. 9వ ప్యాకేజీ పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే రాబోయే కాలంలో రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు లక్పతి నాయక్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శి చందు పట్ల లక్ష్మారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బదరి మహేష్ లక్ష్మీరాజం, దాసరి గణేష్, సందేవేని రాజు, సిరిసిల్ల వంశీ, లింబాద్రి, వెంకటేష్, శ్రీనివాస్, పిర్యా, భానుత్ రాజు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సమష్టిగా సింగరేణి ఉన్నతికి కృషి చేద్దాం

- క్రమశిక్షణ, సమయ పాలనతో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలి
- రెండు గనుల్లో ఒక షిఫ్ట్ మొత్తం మహిళా ఉద్యోగులతో నిర్వహణ
- 37 వ సంయుక్త సంప్రదింపుల కమిటీ భేటీలో సీఎండీ ఎన్. బలరామ్
- కంపెనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్న గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం నేతలు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీ పతి గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థను మరింత అగ్రపథంలో నిలపడానికి యాజమాన్యంతో పాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం, అధికారుల సంఘం నాయకులంతా సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎండీ సునావత్ బలరామ్ అన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంచడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం సాయత్రం గుర్తింపు, ప్రాతినిథ్య కార్మిక సంఘాలతో, అధికారుల సంఘం ప్రతినిధులతో నిర్వహించిన 37 వ జాయింట్ కన్సల్టేటివ్ మీటింగ్ కు అధ్యక్షత వహిస్తూ కంపెనీ భవిష్యత్తుపై పలు కీలక అంశాలను ప్రకటించారు. ఇప్పటివరకు తెలంగాణకే పరిమితమై ఉన్న సింగరేణి సంస్థ అనతి కాలంలో జాతీయ స్థాయి కంపెనీగా ఎదగనున్నదని, ముఖ్యంగా విదేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్ట నున్నదని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా పలు వ్యాపార విస్తరణ చర్యలను చేపడుతుందని, నేడు అధిక డిమాండ్ ఉన్న కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం ప్రముఖ దేశీయ కంపెనీల ఉమ్మడి భాగస్వామ్యంతో లాభదాయక ప్రాజెక్టులను చేపట్టే అవకాశం ఉందన్నారు. దేశీయ అవస రాల రీత్యా 5 వేల మెగావాట్ల సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందన్నారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ వారితో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, సుమారు 26



వేల కోట్ల రూపాయలను దీని కోసం కంపెనీ వెచ్చించనున్నదని తెలిపారు. ఇక్కడి నిర్మాణం పూర్తయినట్లైతే 5000 కోట్ల రూపాయల వరకూ ఆదాయం చేకూరనున్నదని, తద్వారా 800 కోట్ల రూపాయల లాభాన్ని సింగరేణి అర్జించే అవకాశం ఉందన్నారు. ఈ ప్లాంట్ల నుండి ఉత్పత్తి కానున్న విద్యుత్తు కొను గోలుకు 25 ఏళ్ల వరకు రాజస్థాన్ సంసిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థ కొత్త గనులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి మరో నెల రోజుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాబోతుంద న్నారు. 2025-26 లో మూడు కొత్త ప్రాజెక్టు లను ప్రారంభించుకోబోతున్నామని వివరించారు. అలాగే దేశంలో ఇతర చోట్ల లాభదాయకమైన ప్రాజెక్టులను చేపట్టే ఉద్దేశం ఉందని ఇవన్నీ కూడా కంపెనీకి బలమైన ఆర్థిక పునాదులు కల్పించడానికేనని ఆయన స్పష్టం చేశారు. నేటి మన కర్తవ్యం కంపెనీని కాపాడుకోవడం అని, దీని కోసం కార్మిక సంఘాలు ఉత్పత్తి, ఉత్పాద కత పెంపుదలకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా సింగరేణి సంస్థ విజయవంతంగా ముందుకు సాగాలంటే కార్మికులు తమ 8 గంటల షిఫ్ట్ సమయంను పూర్తిగా ఉత్పత్తి కోసం వినియోగించాలని అప్పుడే ఉత్పత్తి వ్యయం తగ్గి, కంపెనీ లాభాల బాటలో నడుస్తుంది అన్నారు. నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గతంతో పోలిస్తే సింగరేణి బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందని, సింగరేణి బొగ్గు ధరలు ఇతర అమ్మకందారుల ధరల కన్నా కొంత అధికంగా ఉండటం వల్ల వినియోగదారులు సింగరేణి బొగ్గు కొనడానికి వెనకాడుతున్నారని, ఈ పరిస్థితిలో కంపెనీ ముందుకు సాగాలంటే ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిథ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, మరియు కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్, నాయకులు నరసింహారెడ్డి, అధికారుల సంఘం సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి నరసింహులు వివిధ సమస్యల పైన తమ సూచనలు సలహాలు తెలియజేశారు. సంస్థ విస్తరణ, ఉత్పాదకత పెంపుదల వంటి విషయాల్లో తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ తరఫున డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం సీ.పి.పి. మనోహర్, జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, వివిధ కార్పొరేట్ శాఖల జీఎంలు పాల్గొన్నారు.

## గోవిందుపల్లెలో చోరీ

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని గోవిందపల్లి లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. అర్ధరాత్రి ఇంటి తాళాలు పగలగొట్టిన దొంగలు నగదు, నగలు అపహరించుకుపోయారని బాధితుడు లబోదిబోమంటున్నాడు. బాధితుడు రాంబ్రహ్మచారి కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం గోవిందు పల్లెలోని తన ఇంటి నుండి బంధువుల ఇంటికి వెళ్లి ఉదయం వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయని వాపోయారు. ఇంట్లోకి వెళ్లి చూడగా సామాను చిందరవందరగా పడేసి ఉన్నట్టు తెలిపారు. ఇంట్లో అందు బాటులో ఉన్న కత్తులు కొడవలితో బీరువాను పగలగొట్టి అందులో ఉన్న దాదాపు రూ.40 వేల నగదు, మూడు గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య, మంథని**



అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంథని పోలీసులు పట్టుకున్నారు. మంథని పట్ట ణంలోని సత్యసాయి దేవాలయం వద్ద అక్ర మంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం మేరకు మంథని పోలీసులు మరియు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా ఉన్న ఆటో టీఎస్ 22 టిఎ 2008ను ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 20 క్వింటాళ్లు అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారని, ఈ బియ్యాన్ని మంథని నుంచి మహారాష్ట్రలోని సిరివంచకు తరలిస్తున్నట్లు ఆటో డ్రైవర్ పేర్కొన్నాడన్నారు. బియ్యాన్ని తరలిస్తున్న డ్రైవర్ శ్రీపాద సతీష్, బియ్యం అమ్మిన రేషన్ డీలర్ సముద్రాల సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ దేగ రమేష్ పేర్కొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ**

**సూర్య, కోనరావుపేట**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బిజెపి మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆశా వర్కర్ల కు చీరలు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో రాణించాలని, మన దేశ భవిష్యత్తు మహిళల చేతుల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు బాలాజీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయ, కిషన్ మోర్చా కార్యదర్శి జింక వెంకటి, మాజీ వైస్ ఎంపిపి తీగల రవీందర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కార్యదర్శి వేల్పుల తిరుపతి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గ్యార శేఖర్, పాక మహేష్, సుదగోని సాయికృష్ణ గౌడ్, వేణు, అనీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, రుద్రంగి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రుద్రంగి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుల్ ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రాందాస్ ఆధ్వర్యంలో మహిళలు సంబురాలు జరుపుకున్నారు. మహిళ సంబరాల్లో భాగంగా మహిళ అధికారులు, మహిళలను కార్యదర్శి రాందాస్ శాలువతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు విద్యా, ఉద్యోగాల్లో రాణిస్తున్నారనీ, ఆర్థికంగా, రాజకీయకంగా, సామాజికంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగడానికి కృషి చేయాలని, అది చదువుతోనే సాధ్యమవుతుందని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మజీద్, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ



ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, మహిళ సంఘాల సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

**సూర్య, రాయికల్**



మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని బిజెపి జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం లు విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, జుబేదా ఫాతిమా, సరిత, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, వసంత లను, మెప్మా ఆర్పి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన ఆవిష్కరణలు

**- మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య-మానకొండూర్**

నూతన ఆవిష్కరణలకు శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని వేద హైస్కూల్‌లో స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావుతో కలిసి ఆయన ప్రారంభించారు.రైతు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో రూపొందించిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



మాట్లాడుతూ శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంచవచ్చన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణితశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు సైన్స్ ఫెయిర్‌లు పదును పెడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపుతోపాటు నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు.అన్ని విద్యాసంస్థల్లో సైన్స్ ఫెయిర్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.పాఠశాల దశ నుంచి సైన్స్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడంలో ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చిన్నప్పుడే సాధించాలనుకునే లక్ష్యాలపై బీజం పడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాక్షించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచన, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదగోని లక్మినారాయణ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, నాగిశెట్టి నాగయ్య, వాల అంజిత్ రావు, ఇర్ఫాన్, బండి మల్లేశం చలిగంటి సంపత్, ఏగోళపు శ్రీనివాస్, సాయిరి దేవయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అట్టహాసంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు అభివృద్ధికి పునాది అని, కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబ పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమాజంలో ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారని తెలుపుతూ కుటుంబ వ్యవహారాలకు ఎటువంటి విఘాతం కల్గించకుండా సుఖవంతమైన జీవితాన్ని కల్పించేటువంటి శక్తి మహిళలు కలిగి ఉంటారని కొనియాడుతూ ప్రతి మగవారి విజయంలో స్త్రీ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. మహిళలు లేని లోకాన్ని ఊహించలేమని, వారి లోటును ఎవరు కూడా పూడ్చలేరని తెలుపుతూ లోకానికి భీజం వేసేటువంటి వారు మహిళలు అని తెలియజేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు వారి వారి కార్యకలాపాలలో నిమగ్నమైనప్పటికి మహిళలు వారి ప్రేమ-ఆప్యాయతలను ఎటువంటి భేద-భావాలు లేకుండా చూపెడుతారని దీని ద్వారా వారియొక్క వ్యక్తిత్వాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. నేడు పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా పైచేయి సాధిస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. మహిళలు వారు కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజంలో ఇతరులకు నైతిక విలువల పట్ల అవగాహన కల్పించి వాటిని పాటించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని చెప్పారు. నేడు అనేక సందర్భాలలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.మహిళలు అన్ని రంగాలలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దేశ అభివృద్ధికి పాటు పడాలని సూచిస్తూ భావితరాన్ని సరియైన మార్గంలో పయనించేందుకు చేయూతనందించాలని సూచించారు. వేడుకలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికై అహర్నిషలు కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారికి బాల్యం గుర్తుకువచ్చేలా పలు వినోదభరితమైన క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





## మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడిచారు.స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సృష్టికి ప్రతి సృష్టి చేయగల శక్తి స్త్రీ, ప్రకృతిలో అపూర్వ శక్తివంతురాలు అబల 'యత్ర నార్యోస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతః' అన్న సూక్తిని నిజం చేస్తూ ఆ పాఠశాల తల్లులకు అంతర్జా తీయ మహిళా దినోత్సవం రోజున వారు గర్వపడేలా ఆత్మీయ సన్మానం గావించింది.వివరాల్లోకి వెళితే స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థలలో మదర్స్ కు వారి పిల్లలచే సన్మానం గావించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ కొముర‌య్య సౌగాని మాట్లాడుతూ అత్యున్నత విలువలు కలిగిన మన దేశంలోని మహిళలు ప్రపంచానికి ఆదర్శమని,ఎన్నో రంగాలలో వారు సేవలు చేస్తున్నారని,అలాగే గృహిణిగా నిస్వార్థ సేవలు అందిస్తూ కుటుంబాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, మహిళలు సంకుచిత భావాన్ని వీడి, విద్యార్థతల్లో, వ్యాపారాల్లో నైపుణ్యంలో గాని ముందడుగు వేయాలని, స్వయం కృషితో సాధికారత సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ, విచ్చేసిన తల్లులందరికి శుభాభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్, ఉపాధ్యాయినిలు, మదర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్లో కన్యక పరమేశ్వరి టెంపుల్‌లో మగువా కలెక్షన్ వారు 500 మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలు చాలా బ్రహ్మాండంగా చేశారు. కేక్ కట్ చేసుకోవడం మహిళలకు గేమ్స్ పెట్టి బహుమతులు ఇవ్వడం ఆటపాటలతో చేయడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో కరీంనగర్కు చెందిన మేము సైతం యువసేన ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ని ఆత్మీయ అతిథిగా ఆహ్వానించి మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానము చిరు జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మగువ బృందం వారు, కమల్జిత్ ఇతర ప్రముఖులు పాల్గొనడం జరగడం జరిగింది.

## హుజురాబాద్ కోర్టులో మెగా లోక్ అదాలత్

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ కోర్టు ఆవరణలో శనివారం మెగా లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ జడ్జీ పి.బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతం అయితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని, మహిళలే సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధి కి దోహదపడుతుందని అన్నారు. దేశంలో అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ లు జి. స్వాతి, పద్మ, సాయి శ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, సిఐలు తిరుమల్ గౌడ్, వి. రవి, బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, లోక్ అదాలత్ సభ్యులు వై. అరుణ్ కుమార్, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అధికారులను సన్మానం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న మహిళ అధికారులను తిమ్మాపూర్ సిఐ స్వామి, ఎల్ఎం డి కాలనీ ఎస్ఐ వివేక్ సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విజన్ హైస్కూల్ ఘనంగా ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వేడుకలు

**సూర్య కొత్తపల్లి**




రేకుర్తిలోని విజన్ హై స్కూల్లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఏర్పాటుచేసిన కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం సిరిపురం ప్రసాద్, మల్లయ్య, వెంకట్, ప్రిన్సిపల్ రాజిరెడ్డి, మహిళా ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి ఫిర్యాదు చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుని విగ్రహాన్ని అవమాన పరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు అలువాల సంపత్, మండల కార్యదర్శి తాటిపెల్లి సంపత్, అలువాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

## - అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి...
## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
## - ఐదు కోట్లతో చేపట్టనున్న మహిళా శక్తి భవన నిర్మాణానికి భూమి పూజ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, రాబోయే ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులో ప్రభుత్వ స్థలంలో 5 కోట్లతో చేపట్టనున్న మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నదని, ఇందుకోసమే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నదని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. జగిత్యాల జిల్లాలో 90 శాతం రుణమాఫీ జరిగిందని, రెండు లక్షల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా వారికి కూడా త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. రుణమాఫీ జరగని వారికి అధికారులు త్వరలోనే రుణమాఫీ చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వీటిని ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని





మండిపడ్డారు. రాబోయే కాలంలోనూ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

**- మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల జిల్లాలో మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాల సాధికారతకు కల్పించడానికి వారి జీవనోపాధి బలోపేతం చేయడానికి మహిళ శక్తి కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా అనుసంధానం చేసి వివిధ రకాల మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేస్తూ ఎస్ హెచ్ జి మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం స్వ శక్తి సంఘాలు 15150 ఉన్నాయని,. మొత్తం గ్రామ సమాఖ్య సంఘాలు 565 మండల సమైక్య సంఘాలు 18, జిల్లా సమైక్య జగిత్యాల సమైక్య ఒకటి ఉందని తెలిపారు. జిల్లాలో (0)వడ్డీ కింద స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ఒక్కో సంఘానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 7071 సంఘాలకు 722.00 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. మిల్క్ ఎనిమల్స్ గ్రౌండింగ్ యూనిట్లో ద్వారా మొత్తం 89 యూనిట్లకు 82,77 లక్షల రుణం ప్రభుత్వం మంజూరు చేస్తుందని, పౌల్ట్రీ యూనిట్ మొత్తం యూనిట్లో 16,83 రుణం 2.93 లక్షలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. పౌల్ట్రీ మదర్ యూనిట్ ద్వారా 18 యూనిట్లు 78 లక్షలు. మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ ద్వారా ఒక్క యూనిట్కు పది లక్షలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తుందని వెల్లడించారు. 68 సబ్ సబ్ స్టేషన్ల పరిధిలో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నామని వీటి నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలు చూడాల్సి ఉంటుందని తెలిపారు. రాబోయే కాలంలో మరింత సమర్థవంతంగా సేవలందిస్తే మరిన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో 15 మహిళా సంఘాలకు 15 బస్సులు అందిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక శక్తికి ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం బస్సులు లీజు ఇస్తుందని దీని ద్వారా మహిళా సభ్యులకు ఒక నెలకు 77వేల రెంటు ప్రభుత్వం చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల భవనం సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 133 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా మహిళా సంఘాలు నిర్వహించాయని, రాబోయే కాలంలో మరింత ధాన్యం కేంద్రాలను అందిస్తామని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వల్ల దాదాపు 3.5 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సౌకర్యాలను మహిళా సంఘాలు సద్వినియం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు, విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డీవో మధుసుధను, డిఆర్డిఓ రఘు వరుణ్, డి.ఎస్.పి రఘు చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి, తదితరులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండలంలో విచ్చలవిడిగా సెటిల్మెంట్ల దందా

## - ముస్తాబాద్ మండలంలో మధ్యవర్తులు జోరు - భయాందోళనకు గురవుతున్న ప్రజలు
## - రాజకీయ అండ దండలతో సెటిల్మెంట్ జరుగుతున్నాయని అని గుసగుసలు

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలో ప్రజలకు ఏదైనా సమస్య వచ్చిన, ప్రమాదవశాత్తు ఏదైనా సమస్య కారణాల వల్ల మరణించిన,భార్య భర్తల మధ్య తగదలు వచ్చిన వారు నష్టపరిహారం కోసం నేరుగా మధ్యవర్థులను సంప్రదిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని మధ్యవర్తులు పరిస్థితిని తమ ఆధీనంలోకి తీసుకోవడం సమస్యాత్మకంగా తయారవుతున్నది. బాధితులు పోలీసులను ఆశ్రయించి కోర్టు ద్వారా న్యాయం నష్టపరిహారం పొందే అవకాశాలు ఉండగా,వారు మధ్యవర్తులను ఆశ్రయించడం పరిస్థితులు భయంకరంగా మారాయి. రోడ్డు ప్రమాదాల ఘటనలు,కూలీలు ప్రమాదవశాత్తు మరణించిన ఘటనలు, ప్రియురాలు ప్రియుడు ఘటనల సందర్భంగా లక్షల రూపాయలు సెటిల్మెంట్ జరిగాయి. ఒక చిన్నారి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటనలో 15 లక్షలు, ప్రియుడు ప్రియురాలు ఘటనలో 9 నుంచి 15 లక్షలు, ప్రమాదా ఘటనలో 4 నుంచి 10 లక్షలు వరకు నష్ట పరిహారం పేరిట నగదు మొత్తాలు చేతులు మారాయి అని అనుకుంటున్నారు. కూలీలు అజాగ్రత్తగా పనిచేసి,మృతిచెందిన ఘటనలలో నష్ట పరిహారం కోసం సెటిల్మెంట్లు జరిగాయి. ఈ సెటిల్మెంట్లలో నష్టపరిహారం కింద చెల్లించిన ధనంని మధ్యవర్తులు సగానికి పైగా ధనంని తమ జేబులలో నింపుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సెటిల్మెంట్ అంతా రాజకీయ పార్టీ నాయకుల అండదండ లతో నడుస్తున్నాయని ప్రజలు చర్చించుకుం టున్నారు.




మండలంలో మధ్యవర్తులు ఇలాంటి సమస్యలను అదునుగా చేసుకొని ఎలాంటి పనులు చేయకుండా ఈ సెటిల్మెంట్ దందాతో తమ జేబులో ధనాన్ని నింపుకొని కాలాన్ని వెలిబుచ్చుకుంటున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలో ఒక ఘటనలో నష్టపరిహారం కోసం జరిగిన నిరసన కార్యక్రమాలు సుమారు 27 మంది పై పోలీస్ కేసులు జరిగాయి. బాధితులు నేరుగా పోలీసులను ఆశ్రయించక, మృతుల శవాలను ప్రక్కన పెట్టి,దౌర్జన్యకరమైన మార్గాన్ని అవలంబించడంతో ప్రజలు భయం భ్రాంతులకు గురి అవుతున్నారు. కూలీలను పనులకు పిలవడానికి భయపడుతున్నారు. ఈ సమస్యలన్నీ అధికారుల కనుసందులోనే జరుగుతున్నాయా? లేకుండానే జరుగుతున్నాయా!? అని ప్రజలు ఆరోపణ చేస్తున్నారు.

# రాష్ట్రపతిని ఆకట్టుకున్న సిరిసిల్ల నేతన్న ప్రతిభ

**- నేతన్నను ప్రశంసించిన రాష్ట్రపతి ముర్ము**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దేశ ప్రథమ మహిళ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సిరిసిల్ల నేతన్న వెల్ది హరిప్రసాద్ ప్రతిభను ప్రశంసించారు. వివిధతా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి భవన్లో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రపతి భవన్ లోని అమృత్ ఉద్యాన్ లో బుధవారం ఏర్పాటు చేసిన వివిధతా కా అమృత్ ఉత్సవ్ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల స్టాళ్ళను సందర్శించారు. తెలంగాణ పెవిలియన్కు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్,ఉప ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించి తెలంగాణ చేనేత కళాకారుల పనితనాన్ని,చేతివృత్తుల ప్రాముఖ్యతను స్వయంగా వారికి వివరించారు. అగ్గి పెట్టెలో పట్టే విధంగా చేతితో చీర నేసిన సిరిసిల్ల నేత కార్మికుడు వెల్ది హరి ప్రసాద్ చేనేత పనితీరును రాష్ట్రపతి ప్రముఖంగా ప్రశంసించి,నేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చేనేత రంగంలో హరిప్రసాద్ నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీ గిటే

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా గిటే మహేష్ బాబాసాహెబ్ శనివారం బాధ్యతల స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత ఎస్పి అఖిల్ మహాజన్ నూతన ఎస్పీకి బాధ్యతలు అప్పగించారు. 2020వ బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి గీటి మహేష్ బాబాసాహెబ్ ములుగు జిల్లా నుండి బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాగా, ప్రస్తుత ఎస్పీ అఖిల్ మహాజన్ అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్పీ గిటే మహేష్ బాబాసాహెబ్ మాట్లాడుతూ జిల్లాలో చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

# అఖిల్ మహాజన్ సర్ హ్యాట్సాఫ్!

**- జనం మధ్యన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ**
**- ఉత్తర తెలంగాణకు లోకల్గా మారిన ఎస్పీ**
**- విలక్షణమైన అధికారిగా గుర్తింపు**
**- బదలీపై బాధపడిన జిల్లా ప్రజలు**

**సూర్య ముస్తాబాద్**



పేరు ఏదైనా ఎవరైనా పోలీస్ ఆఫీసర్ పేరు చెప్తేనే సార్ సార్ అంటూ వణికి పోతుంటారు కానీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తించిన అఖిల్ మహాజన్ మాత్రం సామాన్యుడికి దగ్గరగా అనాధి కాలంలోనే ప్రజల మనసులను గెలిచి హ్యాట్సాఫ్ అఖిల్ మహాజన్ సార్ అంటూ జిల్లా ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నాడు. గంజాయి డ్రగ్స్ పై గట్టి నిఘు.. పెద్ద ఎత్తున కట్టడి, ముఖ్యమైన సైబర్ క్రైమ్ కేసులు, వేర్ హెల్మెట్ రైడ్ సేఫ్ అవేర్నెస్ క్యాంపెయిన్, హెల్మెట్ సేఫ్ క్యాంపెయిన్ ధరించండి, జిల్లాస్థాయి ఆటల పోటీల టోర్నమెంట్, వైద్య శిబిరం, మెగా జాబ్ మేళా, దొంగిలించబడిన/ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ, విద్యార్థుల కోసం,మహిళా లోకం.. ఇలా చేపట్టిన అనేక కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గత కొంతకాలం సమయంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా చేరుకొని బాధ్యతలు స్వీకరించి అనాధికాలంలోనే ప్రజల మన్ననలు పొంది బదలీ కావడంతో ప్రజలు బాధపడుతున్నారు. ఇలాంటి మంచి ఎస్పి దొరుకుతాడో లేదో అని ప్రజలు తమ మనసులోనే బాధపడుతున్నారు. ఇలా కొంత కాలంలోనే ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజల మన్నలను పొంది డైనమిక్ ఆఫీసర్గా ఎదిగి ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నాడు.

# ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో వ్యవసాయబావిలో శనివారం గదరాసు రాములు పనిచేస్తుండగాఅతని మీద మట్టిపెళ్ల పడగా గాయాలు అయినా అతనిని చికిత్సకు తరలిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ బంధువులు తెలిపారు. కుటుంబీకులు బోరుబోరున విలపించారు. గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరి అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన సీఐ నిరంజన్ రెడ్డి**

సూర్య, మెట్‌పల్లి

విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న నకిలీ విలేకరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు.గట్టిపల్లి రాజశేఖర్ (36) మెట్‌పల్లి పట్టణం, స్వస్థలం పొలస జగిత్యాల రూరల్ మండలంకు చెందిన వ్యక్తి గత కొంతకాలంగా విలేకరిగా చెప్పుకుంటూ జీవిస్తున్నాడు ఆర్ ఆర్ న్యూస్' పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో, విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడని వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి, తాను విలేకరినని, పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి, వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసేవాడు. గతంలో ఇలా రెండు మూడుసార్లు మెట్‌పల్లి సీఐ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడు. అయితే, సీఐ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీంతో రాజశేఖర్ సీఐపై కోపం పెంచుకుని, వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించాడు. ఈ



క్రమంలో, గత నెల 12 వ తేదీన రాజేశ్వర రావుపేటలో అక్రమ మొరం రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్ డివిజన్ ఇంజనీర్ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్‌ను కొందరు వ్యక్తులు అడ్డుకుని, బ్లాక్ మెయిల్ చేసి రూ. లక్ష యాభై వేలు వసూలు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నాడు.దీంతో రాజశేఖర్ కూడా అరుణోదయ్ కుమార్‌ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలని పథకంపన్ని. ఈనెల 5వ తేదీన ఎస్ఆర్ఎస్పీ క్యాంపులో అరుణోదయ్ కుమార్ ఉండగా, రాజశేఖర్ అతన్ని బెదిరించి రూ. లక్ష డిమాండ్ చేశాడు. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే తన యూట్యూబ్ ఛానల్ లో తప్పుడు కథనాలు ప్రచురిస్తానని, చంపేస్తానని బెదిరించాడు. భయపడిన అరుణోదయ్ కుమార్ తన వద్ద ఉన్న రూ. 5 వేలు రాజశేఖర్‌కు ఇచ్చి, మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పాడు.ఆ తర్వాత, రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకుని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీసుల ప్రతిష్టను దెబ్బతీయాలని భావించి, సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశాడు. 'ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణ' అనే వాట్సాప్ గ్రూపులో "ఓ రౌడీ షీటర్... ఇరిగేషన్ అధికారి నుండి అక్షరాల 1లక్ష యాభై వేలు తీసుకున్న రౌడీ షీటర్. స్థానిక సి.ఐ. కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని సి.ఐ. ఆర్ఆర్ న్యూస్ తెలంగాణకు ఆశ్రయించిన ఇరిగేషన్ అధికారి. సి.ఐ. ఎవరికి అమ్ముడు పోయారు..?" అనే తప్పుడు కథనాన్ని ప్రచురించాడు. ఈ వార్తను చూపి అరుణోదయ్ కుమార్‌ను మళ్లీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు డిమాండ్ చేశాడు. అరుణోదయ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై పబ్బా. కిరణ్ కుమార్ నకిలీ విలేఖరి గట్టిపెల్లి రాజశేఖర్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు

సూర్య - కథలాపూర్



విద్యార్థులు ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించ వచ్చని ప్రధానోపాధ్యాయులు మధు కుమార్ అన్నారు. మండలంలోని బొమ్మేన ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పది సంవత్సరాలుగా ఈ పాఠశాలకు ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు. ఆనంతరం మహిళ ఉపాధ్యా యురాల్లకు మహిళా దినోత్సవ సందర్భంగా వారిని ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భోగ శ్రీధర్, రవి, రాజేష్, వెంకటేష్, శ్రీనివాస్, సాయిరెడ్డి, రమేశ్, సవిత,అరుణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బ్లుకోల్డ్ డ్యూటీలో మహిళా కానిస్టేబుల్...

సూర్య బోయినపల్లి



మహిళా దినోత్సవం సందర్భంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పింకల్ యాదవ్, సహన ఇద్దరిని బ్లుకోల్డ్ డ్యూటీలో విధులు శనివారం నిర్వహించరు. మహిళా దినోత్సవంలో భాగంగా గ్రామాల్లో తిరుగుతూ మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకునేందుకు వీరిని బ్లుకోల్డ్ డ్యూటీ లో నియమించామని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబులు మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీంకి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలుఅపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న, ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.

## మొన్న పోశారు... నేడు కూల్చారు...

**- ప్రజల సొమ్ము నీళ్లపాలు**

సూర్య, వీణవంక



ప్రజాధనాన్ని అధికారులు దుర్వినియోగం చేస్తూ వారి ధనాన్ని నీళ్లపాలు చేస్తున్నా సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఇటీవల నాలుగు వరుసల రోడ్డు పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్లు రోడ్డు పనుల్లో భాగంగా సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేప ట్టారు. కానీ కొంత మంది వ్యాపారవేత్తలు వాటిని కూల్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. అధికారులు పెద్ద తలకాయలకు కొమ్ముకాస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దుండగులను వెంటనే శిక్షించాలి

సూర్య చందుర్తి




చందుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాలు దళిత సంఘాలు బీసీ సంఘాల ఆధ్వ ర్యంలో, జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరు గ్రామంలో ఈ నెల 6న రాత్రి సమయంలో విశ్వ మేధావి భారతరాజ్యాంగా నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానపరచిన దుండగులను వెంటనే అరెస్టుచేసి చట్టా రీత్యా చర్యలు తీసుకొని దేశాద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసి పోలీసు స్టేషనులో సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంబేద్కర్‌ను అవమాన పరిస్తే దేశాన్నే అవమాన పరిచినట్టు కాబట్టి జాతీయ నాయకుల విగ్రహాలను అవమాన పరిస్తే కఠిన చర్యలు తప్పవని హేచ్చరిస్తున్నాము ఇట్టి కార్యక్రమంలో దుమ్మా అంజయ్య అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు నీరటి. శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్ యం ఆర్ పి ఎస్ నాయకులు నక్క. రాములు దుమ్మా హన్మంతు సందరగిరి లక్ష్మణ్,సింగిల్ విండో డైరెక్టర్ గుడిసెరమేష్,మాల మహానాడు సంఘ నాయకులు పాటి జ్యోతికుమార్, నీరటి.ప్రసాద్, రాగులసుబ్రహ్మణ్యం బత్తుల అశోక్,అన్నిగ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

సూర్య, ఎల్లారెడ్డిపేట



ఓ యువకుడు ఇంట్లో సిలిండర్ మీద వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ మీద పడిపోవడంతో మంటలు వ్యాపించి శరీరం పూర్తిగా అంటుకోగా హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమలికొండ నూతన్ (28) రెండు నెలల క్రితం తన అమ్మ ఊరెల్లగా ఇంట్లో వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్‌పై పడిపోవడంతో వెంటనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించగా 40% శరీరం అంటుకుందని డాక్టర్లు పేర్కొనడంతో మెరుగైన వైద్యానికి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తుండగా శనివారం చనిపోయాడు. మృతునికి తల్లి రాజవ్వ, తమ్ముడు నరేష్ ఉన్నారు.

## తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సూర్య జగిత్యాల



జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా బీసీ కులాల అభివృద్ధి అధికారిని గుండేటి సునీత హాజరైనారు. కార్యక్రమంలో తేజస్ ఫౌండేషన్ ఆర్గనైజర్ ఏ శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న, విద్యార్థినిలు హాజరైనారు. రేపటి భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది వారి హక్కులను అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత మైనటువంటి స్థాయిలో స్థిరపడాలని బాగా చదవాలని చదివే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్లాలని వివిధ రకాలైన కాంపిటీషన్ ఎగ్జామ్స్ రాస్తూ ఇప్పటినుంచే ముందుకు సాగాలని సూచించారు.

## భారతీయ స్త్రీ మూర్తులకు చరిత్రలో ప్రత్యేక స్థానం

**- ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా మహిళా దినోత్సవం**

సూర్య, రాయికల్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు రాయికల్ పట్టణం లోని ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు,మహిళా ఉపాధ్యాయులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల డైరక్టర్లు బాలే జయశ్రీ శేఖర్,మచ్చ లలిత గంగాధర్, ఎద్దండి నివేదిత రాజు రెడ్డి లు మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతిలో స్త్రీని మాతృమూర్తి గా,శక్తి స్వరూపిణిగా జగన్మాతగా గౌరవించే సంప్రదాయం అనాదిగా ఉందని అందుకే "యాత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతా:" అని స్త్రీలను పూజిస్తే దేవతలు కూడా సంతోషిస్తారని పెద్దలు ఉద్భోదించారన్నారు. స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐక్యరాజ్యసమితి చెప్పినట్లుగా మహిళా సాధికారత ఇంకా అవసరమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్ లు బాలే శేఖర్,మచ్చ గంగాధర్,ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,డైరెక్టర్లు నిఖిల్ కుమార్,విధ్యాన్వేష్,ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూట్యూబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ శరణ్య యాదవ్‌కు సన్మానం

సూర్య, సెంటినరీ కాలనీ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ యూట్యూబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య వృత్తితో పాటు, యూట్యూబ్‌లో జానపద పాటలు, లఘు చిత్రాలలో నటిస్తూ, సేవ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ ని రాష్ట్ర అధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనం తరం వారు మాట్లాడుతూ వైద్య వృత్తిని, జానపదకళల పట్ల ఆసక్తి కనబ రుస్తూనే, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మహిళామణులకు స్ఫూర్తిని నింపుతుందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామూర్తి,కార్యదర్శి నీలి శ్రీకాంత్,కోశాధికారి సదానందం, బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజగోపాల్, యూట్యూబ్ అసోసియేషన్ సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందడుగు

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య - మానకొండూర్**

ప్రతి అంశంలోనూ మహిళలు స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, డా.అనురాధ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని మహిళా భవనంలో మహిళలతో కలిసి కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సత్యనారాయణ,డా. అనురాధ మహిళ అధికారులను,మహిళా సంఘాల సభ్యులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీఎం రేవంత్ రెడ్డి అని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళాసం ఘాలకు కేటాయిస్తూ రేపటి తరానికి ఆదర్శవంతంగా మారుస్తుందన్నారు. అదానీ, అంబానీలకి పరిమితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని తెలిపారు.అన్ని అంశాల్లోనూ మహిళలు సమానత్వం సాధించాలన్నారు. మహిళలు అడుగు పెట్టలేని రంగమంటూ ఏదీ లేదని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగానే కాకుండా సమర్థవంతంగా చేస్తూ తమ శక్తిని చాటుతున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం నెరవేరుస్తున్నదని, అభివృద్ధి పనులను వేగవంతం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల సహకారంతో నియోజకవర్గం



అలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు, భవిష్యత్తులో కూడా సదరు మంత్రుల సహకారంతో ముందుకు సాగుతానని ఆయన చెప్పారు. జన్మనిచ్చిన ఊరు పచ్చునూరు గ్రామప్రజల రుణం తీర్చుకుంటానని, సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, ఎమ్మెల్యేగా గెలవడంలోనూ కీలకపాత్ర పోషించిన ఊరి ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. అందులో భాగంగానే తాజాగా కోటి 38 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిరంతరం తపిస్తుంటారని, పని చేసే ఎమ్మెల్యే ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. సేవా గుణం సత్యనారాయణలోనే కాకుండా వారి సతీమణిలో కూడా ఉండటం సుగుణమని ఆయన పేర్కొన్నారు. సుడా పరిధిలోకి వచ్చే మానకొండూర్ నియోజకవర్గ గ్రామాల్లో అభివృద్ధి పనులకు తోడ్పాటునందిస్తామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా పచ్చునూరు గ్రామంలో కూడా హైమాస్ లైట్ల ఏర్పాటు చేస్తామని, అలాగే ఇతర అభివృద్ధి పనులు కూడా చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే సతీమణి డా. కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ మహిళలు తమ శక్తి,యుక్తులతో అవకాశాలను అందిపుచ్చుకుంటు మహాశక్తిగా ఎదుగుతున్నారన్నారు. మహిళా శక్తిని అంచనా వేయడం కష్టమని ఆమె పేర్కొన్నారు. మహిళలతోనే మానవాళి మనుగడ సాగిస్తోందన్నారు. చదువుల్లో వెనుకబడ్డ తన కుమారుడికి విద్యావంతుడిగా తీర్చిదిద్దిన థామస్ అల్వా ఎడిసన్ తల్లి శక్తి అంచనాకు కొలమానం లేదన్నారు. ఆ తల్లి కృషి వల్లనే థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనుగొని ప్రపంచానికే వెలుగునిచ్చారని కొనియాడారు. ప్రతి మనిషిలోనూ ఓ టాలెంట్ ఉంటుందని, దాన్ని గుర్తించి ఆ ప్రతిభకు సానబెడితే రాణిస్తామన్నారు.స్వయం ఉపాధి కోసం పచ్చునూరు గ్రామ మహిళలు బృందాలుగా ముందుకు వస్తే వారికి ఆసక్తిగల వృత్తుల్లో శిక్షణ ఇప్పిస్తానని డా. అనూరాధ చెప్పారు.మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలన్నదే తన ఉద్దేశమని, మహిళలు ఎదగడమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళ ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు ముద్దసాని సులోచన, మండల తహశీల్దార్ రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనుకం అశోక్, సీత నాగరాజు, నెలవేణి కుమార్, కనకం రాకేష్, దాసారపు స్వామి. ఎన్ రామస్వామి, సీత కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆనంతారం యూత్ సభ్యులు బిక్క వాగు బ్రిడ్జి పై నిరసన

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని ఆనంతారం-ఇల్లంతకుంట గ్రామాల మధ్య వున్న బిక్కవాగు బ్రిడ్జిపై అనంతారం గ్రామ యువజన సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యుడు అక్కేం నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభిచి పనులను అరకొర గా నిర్మాణం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అసంపూర్తిగా వున్న నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి జిల్లాల్ల కి వెళ్లే ప్రధాన రోడ్డుద్వారా నిత్యం వందలాది వాహనాలు బ్రిడ్జి పై నుండి వెళ్తా యని ఎవరైనా బ్రిడ్జి పై పడిపోయే ప్రమాదలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి స్పందన లేదన్నారు.ఎమ్మెల్యే స్పందించకపోతే తీవ్ర ఉద్యమాలు చేసేందుకు సిద్ధం అవుతున్నామని తెలుపుతూ హెచ్చరించారు.విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ గౌడ్ వెళ్లి యూత్ సభ్యులతో మాట్లాడారు.నిరసన విరమింపజేశారు. ఈ కార్యక్రమం లో వెంకటేష్, రాజు, చింటూ, భాస్కర్,అంజి,విన్ను, కిరణ్, హరి,రాకేష్, అభి, చంద్రం, మధు, నాగరాజు, నర్సయ్య, కిట్టయ్య, జయపాల్, గణేష్, రాజ్ కుమార్, బిట్టు, అరవింద్, శివ, అఖిల్, కిరణ్, ఉపేందర్, ఎల్లయ్య, మల్లేశం, రిషి,ప్రవీణ్, అశోక్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రక్షక భట నిలయంలో స్థానిక ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ కానిస్టేబుల్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పోలీస్ శాఖలో కూడా శాంతి భద్రతలను కాపాడడంలో కిలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభకు 2 వేల మంది తరలింపు

**- జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 9 న ఆదివారం రోజున అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పద్మశాలి మహాసభకు జిల్లా నుండి 2 వేల మంది పద్మశాలి తరలిరావాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం, గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్ తెలిపారు. కరీంనగర్ లోని జిల్లా పద్మశాలి సంఘం కార్యాలయంలో వారు శనివారం మాట్లాడుతూ అన్ని మండలాల నుండి పద్మశాలీలు భారీగా తరాలి రావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతం చేసేందుకు హైదరాబాదులో పద్మశాలి మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, సంఘ నాయకులు హాజరు కారున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుండి పద్మశాలీలు మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణ హరి, ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వొడ్నాల రవీందర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, మెతుకు కృష్ణ చైతన్య, యేల్ల మహేష్ తదితరులున్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్ర మౌళి**

**సూర్య కొత్తపల్లి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో ముందుండి మరింత ముందుకు వెళ్లాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండి సమాజంలో అనేకమైన కీర్తి ప్రతిష్టలు పొందాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అను మల్ల మిత్ర మండలి సభ్యులు ఆయన వెంట ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నారు

**- ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్**

**- వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**సూర్య.ఇల్లంతకుంట**



మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నారని ఎస్సై శ్రీకాంత్ గౌడ్, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్‌లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్‌లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.మహిళలు అక్షరాస్యులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రాధాన్య తీస్తుందన్నారు. మహిళలు వివక్షతకు గురైతే చట్టాలు రక్షణ కల్పిస్తాయన్నారు. సృష్టికి మూలాధారమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడే సకల సంపదలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాంశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## జిల్లా అబ్కారీ శాఖ అధికారి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సస్పెన్షన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆప్కారి శాఖ అధికారి ఎస్ పంచాక్షరితో పాటు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫాలను సస్పెండ్ చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిత్ర రెస్టారెంట్ అండ్ బార్ కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనలను అబ్కారీ శాఖ అధికారులు దేఖాతలు చేశారని ఆప్కారి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ తన ఉత్తర్వులలో పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండానే చిత్ర బార్ అండ్ రెస్టారెంట్‌కు సంబంధించిన 2 బి లైసెన్స్ రెన్యువల్ చేసి, క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని ఇబ్బందులు గురి చేసినందుకు గాను సిరిసిల్ల జిల్లా అబ్కారీ శాఖ అధికారి ఎస్. పంచాక్షరిని, తప్పుడు వివరాలతో నివేదికలను సమర్పించినందుకు గాను ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫాలను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## బీజేపీలో బారి చేరికలు

**సూర్య చందుర్తి**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో చందుర్తి గ్రామం లోని యువకులు బీజేపీ పార్టీలో చేరారు. లింగపల్లి మహిపాల్, కత్తి శ్రీనివాస్, గడ్డం ముగేందర్, కత్తి గణేష్, కోన సంపత్, కత్తి బాలకిషన్, గామ నిఖిల్, లింగపల్లి గణేష్‌లు జిల్లా అధ్యక్షులు రెడ్డవేని గోపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మర్త సత్తయ్య, ప్రధాన కార్యదర్శి, మర్రి మల్లేశం, ఉప అధ్యక్షులు, మట్కామ్ మాల్లేశం, హనుయ్య చారి, చింతకుంట గంగాధర్, మహిపాల్ రెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బోరుగాయ తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళాదినత్సవం

**సూర్య ఇల్లంతకుంట**



అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో భాగాల్లో ప్రజలకు సేవా చేస్తున్న గ్రామపంచయతీల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలొ పనిచేస్తున్న మహిళాలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపాక అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి చీరలను బహుకరణ, శాలువలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.శనివారం మండలంలోని గాలిపల్లిలో ఆదర్శ గ్రామైఖ్య సంఘ భవనంలో మహిళలను, అనంతరం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు చీరలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత10 సం.రాల కాలం నుండి సన్మానిస్తూన్నట్లు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అర్థిక అభివృద్ధికి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొర్రె లక్ష్మి, దాసరిఅనంతలక్ష్మి,లక్ష్మి, న్యాతలక్ష్మి, బట్టుపద్మ, సుదగోని వజ్ర,బట్టు లచ్చయ్య,రామంచ మల్లవ్వ, కొట్టపెల్లి సుగుణ, ఓరుగంటి బాబు, సతార్ల బాబు, నాయకులు తిప్పారపువంశీ,బండారిరాజు,గజ్జలశ్రీనివాస్,కేశవేణి భూమేశ్ తదితరులు వున్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

## - చెల్లించని వారి ఆస్తులు సీజ్ చేస్తాం - 100% ఇంటి పన్ను వసూలు దిశగా కార్యాచరణ
## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజలు సకాలంలో పనులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంటి పన్నుల వసూళ్ల తీరుపై కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఆస్తి పన్ను బకాయిలు 1355.07 లక్షలు, ఎరియర్స్ 572.53 లక్షలు,



ప్రస్తుత బకాయి: 782.54 లక్షలు ఉండగా, ఇప్పటివరకు వసూలైన మొత్తం 699.80 లక్షలుగా ఉంది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100% పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం - 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ఈ తనిఖీ సమయంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, రెవెన్యూ ఆఫీసర్ కనకయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# గొలుసుకట్టు చెరువుల్లో నీరు వదలండి

## - మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ
## - నిర్లక్ష్యానికి గురైన ఆ నాలుగు కాలువలకు మరమ్మత్తులకు అంచనాలు వేయండి

**సూర్య, ఇల్లంతకుంట**

ఈ వేసవిలో పంటలు ఎండిపోకుండా గొలుసు కట్టు చెరువుల్లో నీరు నింపేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీటిపారుదల శాఖ ఇంజినీర్లను ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం నీటి పారదల శాఖ ఇంజనీర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతగిరి అన్నపూర్ణ,మిడ్ మానేరు ప్రాజెక్టు లనుంచి విడుదలయ్యే నీటితో ఇల్లంతకుంట, గన్నేరువరం,బెజ్జంకి మండలా ల్లోని గొలుసుకట్టు చెరువులను నింపాలని, ఈ దిశగా సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే



ఆదేశించారు. పంటలు ఎండిపోకుండా చూడా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంబం ధిత అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహిం చకూడదని, రోజువారీగా పర్యటనలు చేస్తూ కాలువల వద్ద పరిస్థితిని సమీక్షించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన దాచారం, బోటిమీదిపల్లె, పెద్దలింగాపూర్, రామోజీపేట గ్రామాల కాలువ పనులు చేప ట్టేందుకు వీలుగా అంచనాలు సిద్ధం చేయా లని,అంచనాలు తయారవగానే నిధులు మంజూ రు చేయిస్తానని ఆయన చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, నీటిపారుదశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ వేణుబాబు, డీఈలు సీతారామరాజు,దేవేందర్, ఇల్లంతకుంట తహశీల్దార్ ఫారుఖ్,10,11 ప్యాకేజీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దుగా ప్రతి మహిళ ఎదుగాలే

## - మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం
## - వీరనారీమణులను ఆదర్శంగా తీసుకోవాలి
## - మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

**సూర్య మంథని**



ప్రతి మహిళ ఆకాశమే హద్దుగా ఎదుగాలని మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ముందడుగు వేయాలన్నారు. ఆనాడు సావిత్రీబాయి పూలే గొప్ప ఆలోచనతో అక్షరజ్ఞానం నేర్చుకున్న ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కుటుంబ బాధ్యతల్లో విభిన్న పాత్రలుపోషించే మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈనాడు కల్పన చావ్లా అంతరిక్ష రోధసిలో పాల్గొని మహిళాలోకానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అంతేకాకుండా అట్టడుగువర్గాల కోసం సావిత్రీబాయిపూలే, దుర్గాబాయి దేశ్‌ముఖ్, చాకలి ఐలమ్మ, సరోజనీ నాయుడు లాంటి ఎందరో మహిళలు వీరనారీమణులుగా నిలిచారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి మహిళ సాధికారిత సాధిస్తేనే రాష్ట్రం,దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు ఉన్నతస్థాయిలో ఉండేలా కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గంలోని మహిళలకు ఈ సందర్భంగా ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుబాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీపీసీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుకు చెందిన ఈడిసి మిలీనియం హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం సాంప్రదాయ దీపం వెలిగించే కార్యక్రమంతో ప్రారంభమై, ఎన్టీపీసీ గీత్, ప్రత్యేక కేక్ కటింగ్ వేడుకతో ఆత్మీయంగా సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన జమ్వాల్ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒక ప్రత్యేక ప్రదర్శనను అందించారు. ఈ వేడుకలో మహిళా ఉద్యోగులు తమ సమస్యలను నేరుగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మహిళా శ్రామిక శక్తి యొక్క అంకిత భావం, కృషిని ప్రశంసించారు. మహిళ ఉద్యోగుల భద్రతకు ఎన్టీపీసీ యొక్క నిబద్ధతను, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి అమలు చేయబడిన వివిధ చర్యలను ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీలతో పాటు ఎన్టీపీసీకి చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిజిఎం నుండి ఏజీఎం పదోన్నతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మైనింగ్‌లో డి.జి.ఏం స్థాయి నుండి ఏ.జి ఏంగా పదోన్నతులు పొందిన సి.హెచ్. వెంకట రమణ, పి.వీర భద్ర రావు, జోగిందర్ సింగ్, ఆర్.విజయ ప్రసాద్ రావు, మల్లరపు మల్లయ్య, కుర్మా రాజేందర్, మిక్కిలినేని శ్రీరమేశ్, ఈ అండ్ ఏం లో కే.యాదయ్య, కొరిపిల్ల రామ్మో హన్, మాల ఎర్రన్న, బోడ రమేష్ కుమార్. ఫైనాన్స్ డిపార్టుమెంటు లో గండి కొమురయ్య, పర్సనల్ డిపార్ట్మెంట్ లో విలాస్ శ్రీనివాస్ పొద్దార్, జి.రాజేంద్ర ప్రసాద్ లకు ఏ.జి.ఏంగా పదోన్నతులు పొందారు.

# వైకుంఠ రాథన్ని వితరణ చేసిన ఎన్నారై మోహన్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ లికుంట మోహన్‌లి వారి తండ్రి లికుంట మల్లయ్యలి జ్ఞాపకార్థం నర్సింగా పూర్ గ్రామానికి సుమారు 3 లక్షల విలువ గల వైకుంఠ రథాన్నిలి వితరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ గ్రామంలో చనిపోయిన వ్యక్తులను దూర పొలా లకు తీసుకెళ్లడానికి ఇబ్బంది అవుతుంది అని ఎన్ఆర్ఐ మోహన్ గారికి తెలుపగా ఆయన ముందుకు వచ్చి వైకుంఠ రథాన్ని వారి తండ్రి కుంట మల్లయ్య స్మారకర్థం వితరణ చేశారుఅని మోహన్ గతం లో కూడా కరోనా సమయంలో మండలంలోని పలు గ్రామాలలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారుఅని ఊరిలో ఎ అవసరం ఉన్న ముందుకు వచ్చి సహా యాన్ని అందించడంలో ముందున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట మోహన్ కుటుంబ సభ్యులు, గ్రామ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీమూర్తి

## - జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలను గౌర వించే దినోత్సవ మని జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ సహకారంతో కరీంనగర్ ఫిలిం సొసైటీ ఏర్పాటు చేసిన "మహిళా విశిష్ట పురస్కార ప్రదానోత్సవ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మహేష్ మాట్లాడుతూ ప్రతి మగవాడి విజయం వెనుక ఎవరో ఒక స్త్రీమూర్తి ఉండే ఉంటారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కపిసో అధ్యక్షులు డా. పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ మహిళల సాధికారత దిశగా మనందరి కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు ఇదే కావటం విశేషం స్త్రీ అమ్మగా, భార్యగా, చెల్లెగా, కూతురిగా తన కర్తవ్యాన్ని ఎంతో పట్టుదలతో నిర్వర్తించి కుటుంబ ఎదుగుదలలో కీలకపాత్ర పోషి స్తుందని అన్నారు. మహిళల త్యాగాలను గుర్తిస్తూ వారి శక్తిని రెండింతలు చేసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని రవిచంద్ర అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మగవారి జీవితంలో అండగా నిలుస్తున్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రవిచంద్ర అన్నారు. అనంతరం ప్రముఖ జానపద గాయని గొట్టె కనకవ్వ, గుత్తా నాగదుర్గ, శ్రీదేవిరెడ్డిలను కపిసో విశిష్ట మహిళా పురష్కారంతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఫెస్టివల్ కో-ఆర్డినేటర్ మునిపల్లి ఫణిత,కె సుష్మారెడ్డి, యాగండ్ల అనిల్, కపిసో కార్యదర్శి లక్ష్మి గౌతమ్, కోలా రాంచం ద్రారెడ్డి, మాడిశెట్టి గోపాల్, శంకరయ్య, సదాశ్రీ, గాజోజు నాగభూషణం, పి.ఎస్ రవీంద్ర, చింత సురేష్, తంగెడ అశోకరావు, చంద్రమౌళి, చక్రధ రరావు ఏనుగుర్తి రమేష్, గోగుల ప్రసాద్, ముక్కెర సంపత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల శ్రమధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం నుండి జూలపల్లి గ్రామంలోని శ్రీరాంనగర్ వరకు ప్రధాన రహదారిలో గల గుంతల్లో శనివారం మొరం మట్టి పోయించి శ్రమధానంతో గుంతలను బీఆర్ఎస్ నాయకులు పూడ్చి వేశారు. మొరం మట్టితో వెళ్తున్న ట్రాక్టర్లను ఆపి గుంతల వద్ద పోయిం చారు. బీఆర్ఎస్ నాయకులు శ్రమధానంతో వాటిని పూడ్చినారు. వాహనాల, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన గుంతలను పూడ్చివేసే కార్యక్రమం నిర్వహించినందుకు వాహనదారులు, ప్రయాణికులు అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, నాయకులు నీలం శ్రీనివాస్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ స్కీం వర్తింపజేసేందుకు కృషి చేస్తా

## - టీచర్స్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీమును ప్రైవేటు ఉపాధ్యాయులకు వర్తింప చేసే విధంగా కృషి చేస్తానని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు.

శనివారం శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా గెలిచిన మొదటిసారి జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయంలో, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా పూజారులు గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పీఆర్టియు



టిఎస్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందన్నారు.డాక్టర్ అంబేద్కర్ శాసనమండలిలో ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయుల అదృష్టమని పేర్కొన్నారు.

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుం దని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చా రని శ్రీపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డిని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు. మహిళా ఉపాధ్యా యులకు అంతర్జాతీయ మహిళా దినోత్స వం శుభాకాంక్షలు తెలియజేసి మహిళా ఉపాధ్యాయు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి చాలా అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షురాలు వుజగిరి జమున, శశికళ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# సిటీజేన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య జగిత్యాల**

మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా చట్టాలను మార్చాలని,మగవారితో సమానంగా ప్రతి అవకా శం మహిళకు దక్కేలా చూడాలని తెలంగా ణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రావణి సాంస్కృతిక సంస్థ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట న్యాయవాదులు పి.లావణ్య, డి.రమ్యకృష్ణలను, మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,బైరి రాధలను,సోషల్ వర్కర్



జే.సుమలతను, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, శారద, నాగమణి,రెవెన్యూ ఉద్యోగిని రాణి తోపాటు 26 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను మహిళా రత్న పురస్కారాల్తో హరి ఆశోక్ కుమార్,రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి,వ్యవసాయ అధికారి డి.విఠల్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ 2025 ఏడాది ఆక్సీలరేట్ ఆక్షన్ అనే ఓ కొత్త థీమ్ తో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం తో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు.న్యాయ వాదులు లావణ్య,రమ్యకృష్ణ లు వివిధ మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్య క్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్,బీ.సీ.మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల మండల అధ్యక్షు రాలు బైరి రాధ,న్యాయవాదులు పి.లావణ్య, దారం రమ్యకృష్ణ, నక్క ఇంద్రయ్య,యాకూబ్ హుస్సేన్, రెవెన్యూ,మహిళా శిశు సంక్షేమ ,పెన్షనర్స్ ,సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెల్లవారితే పెళ్లి.. వరుడు ఆత్మహత్య

## .. అనారోగ్య సమస్యతో ఉరి

## .. పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం

**సూర్య మెట్‌పల్లి**



మరికొద్ది గంటల్లో వివాహం జరగాల్సి ఉంది. పెద్దా చిన్నా అంతా కూడా పెళ్లి పనుల్లో మునిగిపోయారు. ఎంతో సంబరంగా పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాల్లో ఇంట్లో వారంతా సందడి చేశారు. కానీ.. అప్పటి వరకు ఎంతో సంతోషంగా ఉన్న ఇళ్లు విషాదంలో మునిగిపోయింది. పెళ్లితో కళకళలాడాల్సి ఇళ్లు కాస్త కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో నిండిపోయింది. కొద్దిగంటల్లో తమ కుమారుడు ఓ ఇంటి వాడు కాబుతున్నాడని సంబరపడ్డ తల్లిదండ్రులకు శోకమే మిగిలింది.వివరాల్లోకి వెళితే.. మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల అనుబంధ గ్రామానికి చెందిన లక్కంపెల్లి కిరణ్ (37) అనే యువకుడు అనారోగ్య సమస్యలతో శనివారం తెల్లవారుజామున ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నేడు ఆదివారం ఉదయం అతని వివాహం ఉండగా.. శుక్రవారం ప్రీవెడ్డింగ్ షూట్ సహా ఇతర వివాహ కార్యక్రమాలు పూర్తిచేసు కొని శుక్రవారం సాయంత్రం ఇంటికొచ్చి తినేసి పడుకున్నాడు. శనివారం తెల్లవారుజామున అనూహ్యంగా వరుడు ఆత్మహత్యకు పాల్పడటంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించించారు. అనారోగ్య కారణాలతో వివాహం జరిగిన తరువాత ఎలాంటి గొడవలు జరగకూడదని ఉద్దేశంతో తన కొడుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి లక్కంపెల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పబ్బా. కిరణ్ కుమార్ తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**సూర్య కోరుట్ల టౌన్.**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో మూడు రోజుల క్రితం రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన నిందితుల పైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి ,అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం జిల్లాలోని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి అవమానించిన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తే ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్ బద్ది మురళి, భూపెల్లి నగేష్, సిరికొండ రాములు, పొట్ట లక్ష్మణ్, బలిజ సంతోష్ కుమార్ ,సామల వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# మహిళ పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ

**,సూర్య కొత్తపల్లి**




సప్తగిరి కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ లో పనిచేస్తున్న కొంతమంది మహిళలకు బట్టలు పంపిణీ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ సెక్రటరీ కొండం అంజిరెడ్డి ట్రెజరర్ అన్న మేని శ్రీనివాస్ జోన్ చైర్మన్ గడప కోటేష్ కుమార్ ఫాస్ట్ జూన్ చైర్మన్ పో రెడ్డి శ్రీహరి రెడ్డి గారు డైరెక్టర్స్ దామోదర్ రెడ్డి రమణారెడ్డి వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి వైస్ ప్రెసిడెంట్ రాజి రెడ్డి, సత్యనారాయణ రాజు,గూడ సత్యనారాయణ రెడ్డి ,రామస్వామి పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది

**సూర్య, చొప్పదండి**



మహిళా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అనూష, పోలీస్ సిబ్బందికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, గుండేటి విజయ్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్ పై మున్సిపల్ అధికారుల దాడులు

**సూర్య, కోరుట్ల టౌన్:**



పట్టణంలోని ఇస్తా రెస్టారెంట్ పై పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు రెస్టారెంట్ పై మున్సిపల్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను స్వాధీనపరచు కొని,వినియోగించు నూనె, పాత్రలు క్లీన్ గా ఉన్నాయ లేవ పరిశీలించి సుమారు రూపాయలు 10,000/- జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమీషనర్ రామకృష్ణ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని,హెూటల్స్,రెస్టారెంట్ లను పరిశుభ్రంగా ఉంచి కస్టమర్లకు నాణ్యమైన,శుచి,శుభ్రత కలిగిన వంటకాలను అందించాలన్నారు. దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేస్తమని, బట్ట సంచులు వాడాలని, ప్లాస్టిక్ ను నిషేదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ క్రాంతి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

## - ఎంపీపీ సుష్మ,మాజీ జడ్పీటీసీ అశ్విని

**సూర్య,రాయికల్**

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే పూర్తి సాధికారత సాధించగలుగుతారని రాయికల్ మండల ఎంపిపి సుష్మ,మాజీ జెడ్పిటిసి జాదవ్ అశ్విని అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్వుడ్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా పిల్లలకు వ్యాస రచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు పూర్తి సాధికారత సాధించాలని, భారతదేశంలోని ఎంతో మంది మహిళలు ఇందిరాగాంధీ,ఝాన్సీ లక్ష్మీబాయి,సరోజినీ నాయుడు,చాకలి ఐలమ్మ, కల్పనా చావ్లా,కిరణ్



బేడీ, సైనా నెహ్వాల్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోవాలని, దానికోసం బాలికలందరూ ఒక రోల్ మోడల్ మహిళను ఎంపిక చేసుకొని దానికి తగ్గ కృషి చేయాలని అన్నారు.అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళలు పూర్తి సాధికారత సాధించగలుగుతారని అన్నారు.మారుతున్న పరిస్థితి దృష్ట్యా సమాజంలో మహిళలు ఎంతో శక్తివంతంగా తయారయ్యారని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చైతన్యవంతంగా మారాలని,ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి తగిన విధంగా కార్యాచరణ రూపకల్పన చేసుకుని ముందు సాగాలన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు,ఆడది అంటే అబల కాదు సబల అని నిరూపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ దివ్య,పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి,డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,యజ్ఞశ్రీ,అనిత,ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినిలు,పిల్లలు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతల అరెస్ట్..

## గంజాయి, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం

**సూర్య మెట్‌పల్లి:**

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. పట్టణ శివారులో ఎస్ ఆర్ గార్డెన్ వద్ద ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఇబ్రహీంపట్నం మండలం ఎర్రాపూర్ తండా కు చెందిన సునావత్ సాయి నాయక్ (30) నిర్మల్ జిల్లా




సత్తెనపల్లి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్ నాయక్ (20) ద్విచక్ర వాహనంపై వస్తు అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా గంజాయి లభించింది. వారిని విచారించగా నిర్మల్ జిల్లా కొమ్ము గూడెం లో చౌహాన్ రమేష్ నాయక్ వద్ద గంజాయి కొనుగోలు చేసి పట్టణంలో ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయించడానికి వచ్చినట్లు ఒప్పుకున్నారని. వారిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న గంజాయి, ద్విచక్ర వాహనాన్ని, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని త్వరలో చౌహాన్ రమేష్ ను అరెస్ట్ చేస్తామని సీఐ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినందుకు దళిత సంఘం నాయకులు నిరసన

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాంపల్లి జగిత్యాల వెళ్లే కూడలి వద్ద దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లోని నగునూరు గ్రామంలో మహనీ యులు రాజ్యాంగ నిర్మాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు , అవమానించే విధంగా పాల్పడినందుకు, దళిత సంఘ సీనియర్ నాయకుడు



సుంచు మల్లేష్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ. దళిత సంఘ నాయకులు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనం తరం వారు మాట్లా డుతూ అంబేద్కర్ అవమానపరిచే విధంగా చర్యలకు పాల్పడిన ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని వారిని కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో దళిత సంఘం సీనియర్ నాయకులు పడిదం వెంకటేష్, గాదం భాస్కర్, లింగంపల్లి లక్ష్మణ్, బోయిని సతీష్, అలాగే మంతెన సంజీవ్, మంతెనసురేష్, మంతెన శ్రీను, అరికెళ్ల మహేం దర్, చొప్పదండి రాములు, మంతెన రాజు, దుర్గం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య మల్యాల**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్యాల మండలం లోని రాజారం గ్రామంలో అఖిల భారత బీడీ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత బీడీ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నామిని లక్ష్మీ రాజేశ్వరి తులసి భారతి లావణ్య భాగ్య తదితరులు పాల్గొన్నారు

### అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని ప్రభుత్వ పరంగా కఠినంగా శిక్షిస్తాం

- ఇలాంటి ఘటనలు నేటి సమాజంలో బాధాకరం...
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**సూర్య సారంగాపూర్**

భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని తెలంగాణ ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని నాగునూరు గ్రామంలో



గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయగా, శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వి ట్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు కొందరి వాడు కాదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అందరికీ సమాన హక్కులు పొందుపరిచారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోనూరు రామచంద్ర రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆసోడి హరీష్, ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, జగిత్యాల రూరల్ మాజీ ఎంపీపీ ధర రమేష్ బాబు, బేరా మహేష్, బీర్పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, ఉమ్మడి మండలాల ప్రచార కమిటీ అధ్యక్షుడు యాదవ్, నాయకులు సాంబారు గంగాధర్,నక్కల రవీందర్ రెడ్డి,అంకం సతీష్,హనుమాన్ రెడ్డి, మాజీ ఎస్సీ ఎస్టి అట్రాసిటీ మానిట రింగ్ కమిటీ సభ్యులు దుమల రాజ్ కుమార్, దళిత సంఘం నాయకులు శంకర్,గంగాధర్,రమేష్, చిర్ర నరేష్,బొనగిరి నారాయణ,నక్క జీవన్,బెజ్జంకి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డు అందుకున్న అంజన శ్రీ

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మ కంటి అంజనశ్రీ మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డు అందుకున్నది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని జగిత్యాల సిటీ కేబుల్



అధినేత టీవీ సూర్యం ఉషారాణి దంపతులచే అలాగే కళాశ్రీ ఆర్ట్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డుల కార్యక్రమం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి అంజనశ్రీ ని మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డుతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా అంజన శ్రీ నీ పలువురు అభినందించారు.

### పసుపు రైతుల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మెట్ పల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్త బస్టాండ్ వరకు 11 వ తేది మంగళవారం జరిగే పసుపు రైతుల మహా ధర్నా



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,అలాగే పసుపు పంటకి మద్దతు ధర 15,000 కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పార్టీలకి అతీతంగా రైతులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు పన్నల తిరుపతి రెడ్డి కోరారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్..**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహిం చడంచ జరిగింది.ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల సర్వైకల్ క్యాన్సర్ మహిళలకు రాకుండా నివారిస్తుంది,మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని. ఖరీదైన వ్యాక్సిన్ని తగ్గింపు ధరతో మమత మల్టీ స్పెషల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ నిర్వహించామని,150 మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు పిల్లల వైద్యనిపుణులు మిట్టపల్లి రాజేష్,పలమనాలజిస్ట్ నడికట్ల సంతోష్,గైనకాలజిస్ట్ నడికట్ల మధుశ్రీ సంతోష్ వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ కొండైపు పద్మ,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతిని శ్రీలత,కవయిత్రి కటకం కవిత,స్విపర్ క్యాషియర్ బండి జ్యోతి,పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి మాధవి మహిళలు మరియు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు..

### ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ ఏ. జ్యోతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిదారి సతీష్ మాట్లాడుతూ మహిళలు తమ బాధ్యతలతో కుటుంబ గౌరవం నూ కాపాడుకుంటూ బయట సమాజంలో తమ విధులను సమాజ శ్రేయస్సుకై నిర్వహిస్తూ భారతదేశం యొక్క జాతి సంస్కృతులను నిలబెడుతున్నారని తెలిపారు, ఈరోజు దేశం మొత్తం మహిళా చేతులో ఉంది అని తెలిపారు, స్త్రీలు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో వారిదే పై చేయిగా ఉంటుందని తెలిపారు, దేశానికి మహిళా ఆర్థిక శాఖ మంత్రి కాక ప్రతి ఇంటికి కూడా ప్రతి మహిళ ఒక ఆర్థిక శాఖ మంత్రి లాగా, పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. షహీద్దీన్, రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయురాలు మమత, సమత ప్రవంతి, శ్రావణి, జి . శిరీష, స్వప్న, సువర్ణ,కార్తిక, వి. శిరీష, సాహితి, నవ్య, అంజలి, అనూష, అండాలు, మంజు భార్గవి, రజిత, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ని అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య మల్యాల**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు చెప్పుల దండ వేసి అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల అంబేద్కర్ సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు శనివారం మల్యాల మండల కేంద్రం బ్యాంక్ చౌరస్తా వద్ద నిరసన



వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు అలాగే తాటిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నలవాల సంజీవ్ కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అంబేద్కర్ సంఘ నాయకులు మ్యాక లక్ష్మణ శనిగారపు తిరుపతి తోటేటి బాబు బెజ్జంకి చిన్న దుర్గయ్య నక్క రాజయ్య అట్ల మహిపాల్ రెడ్డి తిరుపతిరెడ్డి రాజయ్యగుడిసె రవి నక్కా అనిల్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను శిక్షించాలి

**సూర్య,రాయికల్**

సారంగాపూర్ మండలం నాగునూర గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసినందుకు దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రాయికల్ అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ వద్ద గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి



క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో సంఘ నాయకులు చెంగలి గంగాధర్ ఆకు రాజేందర్,బైరి రాజేందర్,బురం నర్సయ్య,ముక్కెర శ్రీనివాస్,జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు గౌరవం ఎదుగాలి

**సూర్య గంగాధర**

సమాజంలో ప్రతి మహిళ గౌరవం ఉండేలా ఎదిగినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని నరేంద్ర విద్యాలయం యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం



చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని నరేంద్ర విద్యాలయం లక్ష్మి దేవిపల్లి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. మహిళా ఉపాధ్యాయినిలా చే కేక్ కోయించారు. సందర్భంగా మాట్లాడుతూ మహిళల గౌరవం పెరగాల న్నారు. స్వయం శక్తితో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. మహిళలు ఎంతో ఓర్పు సహనం ఉంటారని అన్నారు కుటుంబాన్ని, పిల్లలను సన్మార్గంలో ఉంచిదే మహిళ అన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ని మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## ఊసరవెల్లి రంగులు మారుస్తది మాజీ మేయర్ సునీల్ రావుపార్టీలు మారుస్తాడు

**- పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఊసరవెల్లి రంగులు మారుస్తది..మాజీ మేయర్ సునీల్ రావుపార్టీలు మారుస్తాడు అని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి నీకు లేదు సునీల్ రావు,మొదట జగపతిరావు ,రెండోది ఎం సత్యనారాయణ రావు, మూడోది పొన్నం ప్రభాకర్, నాలుగోది వినోద్ రావు, ఇప్పుడు బండి సంజయ్ ఇంతమంది నాయకులు మార్చిన నిన్ను చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది రంగులు కూడా మార్చడం బంద్ చేస్తది అని అన్నారు.తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి అధికారం కోసం పార్టీ లు మారే నీకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే నైతిక హక్కు నీకు ఎక్కడిది అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ వసీం హరీష్ అరుణ్ ప్రసాద్ చిరంజీవి రమేష్ తదితరులు ఉన్నారు.

## కెనాల్ లో మృతదేహం లభ్యం

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని మేడారం తండా లో గల కెనాల్ లో శనివారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి తెలిపారు. కథలాపూర్ మండలంలోని తక్కలపల్లి గ్రామానికి చెందిన గుగ్గిల గంగు 65 అనే వివాహిత జీవితంపై విరక్తి చెంది తక్కల్లపల్లి గ్రామశివారు లో గల ఎస్సారెస్పీ కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకోగా శనివారం ఉదయం సారంగాపూర్ మండలంలోని మేడారం తండా శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్లో మృతదేహం లభించినట్లు పోలీసు లు తెలిపారు. కథలాపూర్ పోలీస్ సిబ్బందికి సమాచారం అందించగా వారు మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రి తరలించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సూర్య మల్యాల:**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో స్వాతి అన్నారు మల్యాల మండలంలోని పల్లెగుట్ట వద్ద ఉపాధి హామీ మహిళ కూలీలతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ



దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఏపీవో శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు

## మహిళా అఘాయిత్యాలకు లోను కాకుండా స్వయంశక్తి సాధించాలి

**సూర్య వీణవంక:**



ప్రతి మహిళా అఘాయిత్యాలకు లోను కాకుండా స్వయంశక్తి సాధించాలని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎలబాక గ్రామంలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురోగతి వైపు బాటలు వేస్తున్నారని చెప్పారు. మహిళలు పిండ దశ నుంచే దాడులు ఎదుర్కొంటున్నారని, మహిళలపై అఘాయిత్యాలు అరికట్టా లంటే ప్రతి మహిళా విద్యావంతురాలై ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగివుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య వీణవంక:**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒడ్డేపెల్లి ఓదెలు బస్సులో ప్రయాణిస్తుండగా శు క్రవారం హార్ట్ ఎటాక్ రావడంతో ఆకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెళ్లి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుడి



పెద్ద కుమార్తె మౌనిక కు 2వేల రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన వెంట మాజీ వార్డు మెంబర్ ఒడ్డేపల్లి అరుణ, శ్రీసాయి వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# మై ఆటో ఇజ్ సేఫ్ తో ప్రయాణం సురక్షితం

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య కోరుట్ల టౌన్.**



మై ఆటో ఇజ్ సేఫ్ తో ప్రయాణం సురక్షితమని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కోరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మై ఆటో ఇజ్ సేఫ్ అనే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆటో ఇజ్ సేఫ్ అనే కార్యక్రమంతో మహిళలు, పిల్లలు ఎవరైనా సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకోవచ్చున్నారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన యాప్ ను ఆటో వాహనంలో ఏర్పాటు చేసినట్లు,ఆటోల్లో ప్రయాణించిన సమయంలో ఏదైనా విలువైన సామాగ్రిని మరచిపోయినట్లయితే,వాటిని సులభంగా తిరిగి పొందవచ్చున్నారు. అలాగే రాత్రి సమయంలో కూడా తాము ప్రయాణించిన ఆటో వాహనం సమాచారం ఆయా ఆటోలో ఏర్పాటు చేసిన యాప్ స్టికర్ ద్వారా తెలుసుకోవచ్చునని సూచించారు. ఇందుకోసం పట్టణంలో ఉన్న ఆటో వాహానాలను క్యూఆర్ కోడ్ రిజిస్ట్రేషన్ చేసి పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, సిఐ సురేష్,ఎస్సై లు శ్రీకాంత్, నవీన్ కుమార్, శ్యామ్ రాజ్, రాంచంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మేయర్ సునీల్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి లేదు

**-కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



ఊసరవెల్లి క్షణానికో రంగు మార్చినట్టు పార్టీలు మారే నీకు కాంగ్రెస్ పార్టీని గానీ..మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే ముందు నీ రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో ఏ పార్టీ ద్వారా ఈరోజు రాజకీయంలో ఎదిగావు మర్చిపోయి తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్టు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి అధికారం కోసం పార్టీ లు మారే నీకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే నైతిక హక్కు నీకు ఎక్కడిది అని మాజీ మేయర్ సునీల్ రావును కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ప్రశ్నించారు. ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ లో ఉండి కాంగ్రెస్ ద్వారా పదవులన్నీ అనుభవించి టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే టిఆర్ఎస్ లోకి పెళ్లి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోగానే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో చేరిన నీకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని విమర్శిస్తే పార్టీలో పదవులు వస్తాయని బండి సంజయ్ మెప్పుకోసం విమర్శలు చేస్తున్నావని ప్రజలందరికీ తెలుసు. నీ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఈ ఎన్నికల్లోనే కాదు. గతంలో జరిగిన ఎన్నికల్లో కూడా మేము అభ్యర్థిని నిలబెట్టలేదు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు విషయంలో ఉపాధ్యాయులకు వదిలిపెట్టడం జరిగింది. ఇకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అభ్యర్థి విజయం సాధించడానికి బి ఆర్ ఎస్ పార్టీతో బిజెపి లోపాయి కారి ఒప్పందంతోనే బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టలేదు. మంత్రి పైన అర్థరహితమైన విమర్శలు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముక్క భాస్కర్, మార్క రాజు, బొమ్మ రాతి సాయికృష్ణ, నాగుల సతీష్, విద్యాసాగర్, వంగాల విద్యాసాగర్ లక్ష్మణ్ రాజు, మడుపుమోహన్ తదితరులు ఉన్నారు.ల

## మహిళ ఉద్యోగులకు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**




అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం రెడ్ క్రాస్ సొసైటి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని దయాగ్నోస్టిక్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులను సొసైటి తరుపున ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి చైర్మెన్ పెంద్యాల కేశవ రెడ్డి, కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.